

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శనివారం | నవంబర్ 4, 2023 | www.navatelangana.com

తొలి రోజు 11 నామినేషన్లు దాఖలు

- స్వతంత్ర అభ్యర్థులతో నామినేషన్ల ప్రక్రియ షురూ....
- రిటర్నింగ్ అధికారి కార్యాలయాల వద్ద పోలీసులు బందోబస్తు, 144 సెక్షన్ అమలు

నవతెలంగాణ-విలేకర్లు

2023 సార్వత్రిక ఎన్నికలు సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో నామినేషన్ల ప్రక్రియ షురూ అయింది. నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన మొదటి రోజు శుక్రవారం 12 నియోజకవర్గాలకు గాను 11 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈనెల 5, 8, 9 తేదీలలో మంచి రోజులు ఉన్నాయని, ఈ రోజుల్లోనే నామినేషన్లు ఎక్కువ పడే అవకాశం ఉందని తెలిసింది. 9వతేదీన వరంగల్ పశ్చిమ నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా వినయ్‌భాస్కర్ నామినేషన్ వేస్తున్నట్లు సమాచారం.

జనగామ : పాలకుర్తి నియోజకవర్గంలో ఒకటి స్టేషన్‌గన్‌పూర్ నియోజకవర్గంలో ఒక్కటి చొప్పున నామినేషన్లు దాఖలు అయ్యాయి. జనగామ నియోజకవర్గంలో ఎవరు నామినేషన్లు వేయలేదు. ఆయా నియోజకవర్గాల కేంద్రాలైన నామినేషన్లు స్వీకరించే రిటర్నింగ్ అధికారి కార్యాలయాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆర్‌ఓ కార్యాలయానికి వంద మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ అమలవుతుంది. మొదటిరోజు పాలకుర్తి నియోజకవర్గంలో తొర్రూరు మండలం, నాంచారి మడూరు గ్రామానికి చెందిన స్వతంత్ర అభ్యర్థి మంద యాకమల్లు నామినేషన్ పత్రాలను ఆర్వో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ స్వీకరించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో తాటికాయల గ్రామానికి చెందిన బల్లెపాక రాజేష్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయగా నామినేషన్ పత్రాలను ఆర్‌ఓ రామ్మూర్తి స్వీకరించారు. జనగామ నియోజకవర్గం లో మొదటి రోజు ఎవరు నామినేషన్ దాఖలు చేయలేదు. ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు ఆర్భాటాలు హంగులతో ఒక సెట్టు, ఎలాంటి సప్పులు లేకుండా మరో సెట్టు నామినేషన్ పత్రాలు వేసేందుకు సిద్ధమవుతున్నారు. 3వ తేదీ నుండి 10 తేదీ వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. ఈసారి జనగామ నియోజకవర్గంలో అధికార పార్టీ బీఆర్ఎస్‌తో పాటు కాంగ్రెస్ బీజేపీ అభ్యర్థులు తమ తమ బల నిరూపణలు చూపించు కునేలా అంగులు ఆర్భాటాలతో పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివచ్చి నామినేషన్ వేసేందుకు ఏర్పాట్లు చేసు కుంటున్నట్లు తెలిసింది.



ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా...

వరంగల్	- 3	నర్సంపేట	-2
భూపాలపల్లి	- 2	పరకాల	- 1
పాలకుర్తి	- 1	స్టేషన్‌ఘన్‌పూర్	- 1
మహబూబాబాద్	- 1	జనగామ	- 0
ములుగు	- 0	డోర్నకల్	-0
హనుమకొండ	-0	వర్ధన్నపేట	-0

వరంగల్ : తొలి రోజునే మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయని వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి, బల్దియ కమిషనర్ షేక్ రిజ్వానా భాష ప్రకటనలో పేర్కొన్నారు.106-వరంగల్ తూర్పు నియోజక వర్గ జిడబ్లుఎంసి లోని రిటర్నింగ్ అధికారి కార్యక్ర మంలో శుక్రవారం ఇద్దరు అభ్యర్థులు 3 నామి నేషన్లు వేశారు. బీజేపీ వరంగల్ తూర్పు అభ్యర్థిగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఒక సెట్ నామినేషన్ పత్రాలు రాజనాల శ్రీహరి స్వతంత్ర అభ్యర్థి గా, బీఆర్ఎస్ అభ్యర్థిగా 2 సెట్ల నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషాకు అందజేశారు.

పాలకుర్తి : పాలకుర్తి నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి మొదటి రోజు ఒక నామినేషన్ దాఖలు అయిందని ఎన్నికల మిగతా 2లో...



వర్ధన్నపేటలో 'నాగా'స్త్రం..

- కాంగ్రెస్‌లో జోష్..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి వర్ధన్నపేట (ఎస్సీ) నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కెఆర్ నాగరాజును రంగంలోకి దించడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరుస్తుంది. ఇక్కడ టికెట్‌నాశించి భంగపడ్డ నమిండ్ల శ్రీనివాస్ ప్రచారానికి దూరంగా వుంటున్న, ఆయనతో కీలక నేతలు మంతనాలు జరుపుతున్నారు. త్వరలోనే సమైక్యంగా నేతలందరూ కలిసి ప్రచారానికి దిగనున్నట్లు సమాచారం. బిఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను ఎదుర్కొవడానికి బలమైన అభ్యర్థి కావాలని కాంగ్రెస్ సీనియర్ నేతలు స్పష్టం చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో ఎఐసిసి నాయకత్వం పదవీవిరమణ చేసిన ఐపిఎస్ అధికారి కె.ఆర్ నాగరాజును రంగంలోకి దించింది. నియోజకవర్గంలో మండలాల్లో గ్రామాలవారీగా సమాచారాన్ని సేకరించిన కెఆర్ నాగరాజు బృందం ఆచూతూచి అడుగులు వేస్తుంది. తమ గెలుపుకు అవసరమైన నేతలను గుర్తించి కాంగ్రెస్‌లో చేర్చుకుంటూ విజయపథం వైపు అడుగులు వేస్తుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఎక్కువగా తన సర్వీసును పూర్తి చేసుకున్న నాగరాజు జిల్లావాసులకు చిరపరిచితులు. 'అరూరి'పై వున్న వ్యతిరేకత, రాష్ట్రవ్యాప్తంగా వీస్తున్న కాంగ్రెస్ గాలి 'నాగ్'కు అనుకూలంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరకుండా 'అరూరి' తనదైన శైలిలో అడ్డుకట్ట వేసినట్లు తెలుస్తుంది. ఏదేమైనా మూడు, నాలుగు రోజుల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్‌లోకి వలసలు వుంటాయన్న ప్రచారం జోరందుకుంది. వర్ధన్నపేట నియోజకవర్గంలోగత రెండు సార్లు భారీ మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన అరూరి రమేష్ ఘనవిజయం సాధించారు. 'అరూరి'ని దెబ్బతీయడానికి బలమైన అభ్యర్థి కోసం మిగతా 2లో...



కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-టేకుమట్ల

దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద బడుగు, బలహీన వర్గాలు అభివద్ధి చెందుతాయని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని రాఘవరెడ్డి పేట, ఆరెపల్లి, గుమ్మడవెల్లి, కుందనపల్లి, బండపల్లి, మందలోరిపల్లి, దుబ్యాల, వెల్లంపల్లి, ఎంపేడు, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా దీవన యాత్ర కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర సత్యనారాయణ రావుకు అడుగడుగునా ప్రజలు, మహిళలు, కోలాట బందాలు కోలాటం నత్యాలతో, డప్పు చప్పులతో బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో బిఆర్ఎస్, బిజెపి ప్రభు త్వాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రాష్ట్రంలో అధికారంలో వున్నా నియంత్రత్వ పాలనను తరిమేసి కాంగ్రెస్‌కు పట్టం కట్టాలన్నారు. కాంగ్రెస్ పెట్టిన మేనిఫెస్టోలోని పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం కాపీ కొట్టి మరోసారి రాష్ట్ర ప్రజలను మోసగించాలని చూస్తున్నదన్నారు. బీఆర్ఎస్ నెరవేరని హామీలతో ప్రజలు మరోసారి మోసపోకూడదని మిగతా 2లో...



దొరల తెలంగాణ కావాలో.. ప్రజల తెలంగాణ కావాలో తేల్చుకోండి.

అమరుల త్యాగాలతో గద్దెనెక్కిన కేసీఆర్

కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్ల అవినీతి

ములుగు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క వివరాలు 2 లో..



ఐలమ్మ స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచాలి

ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్. పుణ్యవతి

మహిళా కూలీల రాష్ట్ర సదస్సు వివరాలు మెయిన్ లో...

నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

- ఎన్నికల వ్యయ పరిశీలకులు వాగీష్ కుమార్ సింగ్

నవతెలంగాణ-ములుగు

2023 అసెంబ్లీ సాధారణ ఎన్నికల కొరకు అభ్యర్థులు నామినేషన్ లను దాఖలు చేసినప్పుడు ఆర్వో ప్రతి డాక్యుమెంట్ ను క్షుణ్ణంగా పరిశీలించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు వాగీష్ కుమార్ సింగ్ తెలిపారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన ములుగు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి కార్యాలయంను జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ గౌస్ ఆలంతో కలిసి కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు వాగీష్ కుమార్ సింగ్



సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నామినేషన్ దాఖలుకు వచ్చే అభ్యర్థులకు నామినేషన్ పత్రాలు 2బి లను రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఉచితంగా అందించాలని, మిగతా 2లో...



అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మకండి
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-రేగొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివద్ధిని చూసి ఆశీర్వదించి, ఓటేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. శుక్రవారం గోరుకొత్తపల్లి మండలంలోని గాంధీనగర్, కోనరావుపేట, వెంకటేశ్వర్ల పల్లి సుల్తాన్పూర్, జగ్గయ్యపేట, రామగుండాలపల్లి గ్రామాలలో బి ఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తో కలిసి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల్లో చేస్తున్న మోసపూరిత వాగ్దానాలు నమ్మి మోసపోవద్దని అన్నారు. 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివద్ధి శూన్యమని అన్నారు. తొమ్మిది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివద్ధి చేసి దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉంచిందని అన్నారు. కంటికి రెప్పల కాపాడుకునే వ్యక్తిని ప్రజలు కాపాడుకోవాలని వారన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు 24 గంటల మేలు రకమైన విద్యుత్తును అందిస్తున్నామని అన్నారు. 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రైతుల గురించి సానుభూతి ప్రకటించారు, కానీ పెట్టుబడి సాయం అందించిన వారు లేరని అన్నారు. రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్న మిగతా 2లో...

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
శనివారం నవంబర్ 04, 2023 www.navatelangana.com

తొలి రోజు 11 నామినేషన్లు దాఖలు

మొదటి పేజీ తరువాయి...

రిటైర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సాధారణ ఎన్నికల సందర్భంగా వెలువడిన నోటిఫికేషన్లు భాగంగా నామినేషన్ల స్వీకరణలో మొదటిరోజు పాలకుర్తి నియోజకవర్గం లోని మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం నాంచారి మడూరు గ్రామానికి చెందినమంద యాకమల్లు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారని నామినేషన్ పత్రాలను స్వీకరించామని రోహిత్‌సింగ్ తెలిపారు. అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పాలకుర్తి తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, ఎన్నికల డిటి రామారావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శరత్ చంద్ర, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి : భూపాలపల్లి ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11:19నిమిషాలకు బీజేపీ పార్టీ తరుపున భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా చందుపట్ల కీర్తీ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమాదేవికి నామినేషన్ పత్రాలు అంద జేశారు. భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు తరుపున ఆయన సతీమణి గణపురం జెడ్పీటీసీ గండ్ర పద్మ ఒక సెట్ నామినేషన్ దాఖ లు చేశారు. శుక్రవారం సాయంత్రం వరకు మొత్తం రెండు నామినేషన్లు వచ్చినట్లు ఆర్టీఓ రమాదేవి తెలిపారు.

పరకాల : పరకాల నియోజకవర్గంలోని దామెర మండలం పసరకొండ గ్రామానికి చెందిన గజ్జి విష్ణు స్వతంత్ర అభ్యర్థిగా మొదటి రోజు స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ సమక్షంలో నామినేషన్ దాఖలు చేశారు.

నర్సంపేట : నర్సంపేట నియోజకవర్గం నుంచి తొలి రోజు ఇద్దరు నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి కృష్ణవేణికి ఎంసీపీఐ(యు) అభ్యర్థి పెద్దారపు రమేష్ నామినేషన్ దాఖలు చేశారు. ఇమ్మడి రవి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు

మహబూబాబాద్ : మహబూబాబాద్ అసెంబ్లీ స్థానానికి వెంకన్న స్వతంత్ర అభ్యర్థి ఒక నామినేషన్ వేశారు. డోర్నకల్ అసెంబ్లీ స్థానానికి ఒకటి కూడా నమోదు కాలేదు

క్షుణ్ణంగా పరిశీలించాలి

మొదటి పేజీ తరువాయి...

నియోజక వర్గానికి సంబంధించిన ఓటరు జాబితాను అభ్యర్థులు పరిశీలించుకోవడానికి వీలుగా పోలింగ్ కేంద్రం వారీగా జాబితాను అందుబాటులో ఉంచాలని అన్నారు. ఆన్లైన్ ద్వారా కూడా పరిశీలించుకునే ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నామినేషన్ పత్రాల నమోదులో అభ్యర్థులకు సిబ్బంది సహకరించి ప్రతి కాలం నమోదు చేసేలా చూడాలని అన్నారు. ఒకవేళ ఏదైనా కాలంలో చెప్పాల్సింది ఏమి లేనప్పుడు లేదు/వర్తించదు అని ఖచ్చితంగా రాసేలా చూడాలని సూచించారు. సెక్యూరిటీ డిపాజిట్ అనంతరం రిటర్నింగ్ అధికారికి అభ్యర్థి నామినేషన్ పత్రాలను సమర్పించినపుడు అనెగ్జర్-19, ఫార్మాట్-26 అఫిడవిట్, బ్యాంక్ ఖాతా, కుల ధ్రువీకరణ, ఫోటోలు, ఇతర నియోజకవర్గానికి చెందిన వారైతే వారి ఓటు వివరాలు తెలిపే సర్టిఫైడ్ కాపీ, అభ్యర్థి పోటీ చేసే పార్టీ గుర్తులను తెలియజేశారా.. లేదా.. మొదలైనవి క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. నామినేషన్ స్వీకరణ అనంతరం స్క్రూటినీకి సంబంధించిన సమయాన్ని అభ్యర్థులకు తెలియజేయాలని అన్నారు. నామినేషన్ సమర్పించిన అనంతరం అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించిన వివరాలను తెలియజేస్తూ క్యాండిడేట్ హ్యాండ్ బుక్ మొదలైనవి అందించాలని తెలిపారు. నామినేషన్ తో పాటు అభ్యర్థి సమర్పించిన పత్రాల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పలు విభాగాలను పరిశీలించారు. నామినేషన్ నాటి నుండి అభ్యర్థుల ఖర్చులను రికార్డులలో నమోదు చేయాలని అన్నారు. ఈ రికార్డుల నిర్వహణ ఎన్నికలు ముగిసే వరకు కొనసాగించాలని ఆదేశించారు. పార్టీలకు చెందిన వారి ఖర్చులను పార్టీ పేరుతో ఏర్పాటు చేసిన రిజిస్టర్ లో, ఇండిపెండెంట్ అభ్యర్థులకు సంబంధించిన ఖర్చులను షాడో రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డి. వేణుగోపాల్, డిఎస్ వెంకన్న, ఆర్డీవో కే సత్యపాల్ రెడ్డి, జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి సర్దార్ సింగ్, ములుగు తహసిల్దార్ విజయభాస్కర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను సీఐ శంకర్ పరిశీలన

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ముందస్తు చర్యల్లో భాగంగా శుక్రవారం గోవిందరవుపేట, చల్వాయి, సోమలగడ్డ, మచ్చాపూర్, బుస్సాపూర్ పోలింగ్ కేంద్రాలను సీఐ శంకర్, ఎస్ఐ షేక్ మస్తాన్ పరిశీలించారు. ఓటు హక్కును ప్రతి ఓటరు గురికాకుండా వినియోగించుకోవాలని అన్నారు. ఓటు హక్కును ప్రశాంత వాతావరణం లో వేయడానికి వీలుగా అన్ని ఏర్పాట్లను పోలీస్ శాఖ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఎలాంటి సంఘటనలు జరిగినా తమకు వెంటనే సమాచారం అందించాలని కోరారు.

వర్ధన్నపేటలో 'నాగా'స్త్రం..

మొదటి పేజీ తరువాయి...

అన్వేషించిన టిపిసిసి నేతలు ఎట్టకేలకు పదవీ విరమణ చేసిన ఐపిఎస్ అధికారి కె.ఆర్ నాగరాజును రంగంలోకి దించింది. కాంగ్రెస్ ఉపయోగించిన ఈ 'నాగా'స్త్రం సత్ఫలితాలు ఇచ్చే దిశలో వుందన్న అంచనాలు వెలువడుతున్నాయి. గత నెల రోజుల క్రితమే నియోజకవర్గంలో మండలాలు, గ్రామాలవారీగా రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు, బలాబలాలపై అధ్యయనం చేయించి మరీ 'నాగ్' రంగంలోకి దిగినట్లు కనిపిస్తుంది. ఈ క్రమంలో ఒకవైపు కాంగ్రెస్ పార్టీ టికెట్‌నాశించి భంగపడ్డ నేతలు నమిండ్ల శ్రీనివాస్, జన్ను పరంజ్యోతితో మంతనాలు జరుపుతూనే ఇతర పార్టీల నేతలు, ముఖ్యంగా బిఆర్ఎస్ నేతలను కాంగ్రెస్‌లో చేర్పించే చర్యలను చేపట్టారు. ఈ నియోజకవర్గంలో ఆధిపత్యం చెలాయించే వెలమ సామాజిక వర్గం ఇప్పటికే 'నాగ్'కు సహకరిస్తున్నట్లు సంకేతాలు బహిర్గతమయ్యాయి. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో 'నాగ్' బృందం అత్యంత వేగంగా పావులు కదుపుతున్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీ నేతలు పనిచేస్తున్న తీరును సైతం ఈ బృందం నిశితంగా పరిశీలిస్తుందని సమాచారం. దీంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తున్నాయి.

బీఆర్ఎస్‌లో కోవర్టులు..

బీఆర్ఎస్‌లో పలువురిని 'నాగ్' బృందం కోవర్టులుగా మార్చుకుందని తెలుస్తుంది. ఈ క్రమంలో బిఆర్ఎస్‌లో కీలక నేతలు 'అరూరి' వ్యవహారశైలిపై అసంతృప్తితో వున్న వారంతా లోపాయికారిగా ఆయన ఓటమికి కంకణం కట్టుకున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతుంది. పోలీసు అధికారిగా పనిచేసిన నాగరాజు తన కంటూ పక్కా ఇంటెలిజెన్స్‌ను ఏర్పాటు చేసుకొని మరి అడుగులు వేస్తున్నారు. ఇటీవల బిజెపికి రాజీనామా చేసిన ఆ పార్టీ అధికార ప్రతినిధి రాకేశ్‌రెడ్డిని సైతం 'నాగ్' కాంగ్రెస్‌లోకి ఆహ్వానించడం గమనార్హం. వర్ధన్నపేట నియోజకవర్గం వంగపహాడ్‌కు చెందిన రాకేష్ రెడ్డి కాంగ్రెస్‌లోకి చేరితే అది మరింత బలం చేకూరుతుందని భావిస్తున్న కాంగ్రెస్ నాయకత్వం ఆ దిశగా అడుగులు వేస్తుంది. కార్పొరేటర్లు తమ అసంతృప్తి బహిర్గతం కాకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వర్‌రావు, నమిండ్ల శ్రీనివాస్‌లను కలుపుకుపోవడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తూ ప్రచారం చేస్తున్నారు. ఇప్పటి వరకు సరైన అభ్యర్థి లేరని భావించిన ప్రజలు కెఆర్ నాగరాజు రంగప్రవేశంతో సరైన అవకాశం దొరికిందని భావిస్తున్నట్లుగా వాతావరణం కనిపిస్తుందని రాజకీయ పండితులు వ్యాఖ్యానిస్తున్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

మొదటి పేజీ తరువాయి...

ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు బంధు కింద 80 వేల కోట్ల రూపాయలను రైతులకు అందించామని అన్నారు. పేదింటి ఆడబిడ్డలకు పెద్దన్నగా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, రైతులకు రైతుబంధు రైతు బీమా, రైతు రుణమాఫీ చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం ఒకటి అని అన్నారు. వృద్ధులకు వితంతులకు, ఒంటరి మహిళలకు ఆసరా పెన్షన్లు అందిస్తున్నామని అన్నారు. సాగుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్ళీ బీఆర్ఎస్‌కే పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సాయిని విజయముత్యం, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మటిక సంతోష్, సర్పంచులు దండ బోయిన సంతోష్, శ్వేతా రాజు, రజిత రాజు, అంబాల చందు, పాతపల్లి సంతోష్, మహేందర్ రెడ్డి, ఎంపీటీసీలు గుండు కుమార్, హమీద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కానుగంటి శ్రీనివాస్, నాయకులు విషు పాల్గొన్నారు.

దొరల తెలంగాణ కావాలో.. ప్రజల తెలంగాణ కావాలో తేల్చుకోండి

అమరుల త్యాగాలతో గద్దెనెక్కిన కేసీఆర్

కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్ల అవినీతి

ములుగు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,

ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క

నవతెలంగాణ-ములుగు



దొరల తెలంగాణ కావాలో.... ప్రజల తెలంగాణ కావాలో తేల్చుకోండి అని,తెలంగాణ ప్రజల ఆకాంక్షను కేసీఆర్ నాశనం చేశారని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. వేంకటా పూర్ మండలం లోని భుర్గుపేట గ్రామానికి చెందిన కురిమిల్ల రమేష్,బండి విజయ భాస్కర్ రావు,ఎరుగొండ రవి,మేకల సారాంగం,మేకల రాజు,పలక సునీల్,కోట సుమన్, కోట సునీల్,నాగరాజు,ఆలేటి సురేష్, నర్సయ్య,కోట గణేష్,కోట వనక్క,వరలక్ష్మి, వనమ్మ,సరళ,స్వాతి తో పాటు 300 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరగా వారికి ఎమ్మెల్యే సీతక్క కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.... మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటికో ఉద్యోగం ఇచ్చిన హామీని నెరవేర్చలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో భాగంగానే 2014లో తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసిందని అన్నారు. కర్ణాటక, చత్తీస్గఢ్, రాజస్థాన్, రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి సొమ్ముతో ఈ ఎన్నికల్లో గెలువాలని డబ్బు సంచులతో బీఆర్ఎస్ నాయకులు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. వాళ్ళు గెలిస్తే డబ్బు గెలిచినట్లు నేను గెలిస్తే ప్రజలు గెలిచినట్లు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకువచ్చి నిరుపేదల భూములను లాక్కున్నదని విమర్శించారు. కేసీఆర్, బీజేపీ, ఎంఐఎం మూడు పార్టీలు కలిసే స్నేహపూర్వకంగా పనిచేస్తున్నాయని, ఇందుకు ముఖ్యమంత్రి లక్షల కోట్లు అవినీతి చేసిన ఏ ఒక్క సిబిఐ, ఈడీ, ఇన్కమ్ టాక్స్ ఎంక్వయిరీ చేయకపోవడమే నిదర్శనం అన్నారు. ఇదంతా తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో బీసీల రిజర్వేషన్లను 27శాతం నుండి 23 శాతానికి తగ్గించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. దేశంలోని ప్రజలందరి ఆకాంక్ష కోసమే కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను వివరించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ప్రతి మహిళకు మహాలక్ష్మి పథకం పేరుతో ప్రతి నెల 2500 అందిస్తామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా పేరుతో ప్రతి ఎకరాకు 15000, రైతు కూలీలకు 12 వేల రూపాయలు అందిస్తామన్నారు. ఇందిరమ్మ పథకం పేరుతో 5 లక్షల రూపాయలు, నిరుపేదలకు 4000 పెన్షన్, యువకులకు, నిరుద్యోగులకు ఐదు లక్షల ఆర్థిక సాయం, ఆడపిల్లలకు ఎలక్ట్రికల్ స్కూటర్ అందజేస్తామని గిరిజనులు ఆదివాసులు అంటే ఇందిరా గాంధీకి అమితమైన ప్రేమని వారి కలలను నెరవేర్చేందుకు ఇందిరా గాంధీ కృషి చేశారని అన్నారు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి అధికారంలోకి రావడం కోసం ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల,గ్రామ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

మొదటి పేజీ తరువాయి...

అన్నారు. దళితులు మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటికో ఉద్యోగం వంటి హామీలు ఎందుకు అమలు చేయలేదో బిఆర్ఎస్ నాయకులను నిలదీయాలన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేసి చూపిస్తామన్నారు. హామీలు ఇచ్చి మర్చిపోయే పార్టీ కాంగ్రెస్ పార్టీ కాదని అమలు చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలతో ప్రతిపక్ష పార్టీల గుండెల్లో గుబులు మొదలైంది అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కడుపులో పెట్టుకొని కాపాడుకునే సమయం వచ్చిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి సోనియాగాంధీకి, రాహుల్ గాంధీకి బహుమతిగా ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పుడు గ్రామాల్లో ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దాఖలాలే లేవన్నారు. పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వడం లేదని, రైతు రుణమాఫీకి దిక్కే లేదని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లేవన్నారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి భూపాలపల్లి నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలిపించా లని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



వెంకటాపూర్‌లో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ- ములుగు

వెంకటాపూర్ మండల కేంద్రంలో నూతన బీఆర్ఎస్ కార్యాలయాన్ని మండల ఎన్నికల ఇన్చార్జి సాంబారి సమ్మరావు ప్రారంభించారు. మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి అధ్యక్షతనశుక్రవారం పార్టీ శ్రేణులతో సమ్మారావు మాట్లాడుతూ.. గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలి అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి కి 50వేల ఓట్ల మెజార్టీ లక్ష్యంగా కృషి చేయాలి అన్నారు. మేనిఫెస్టోలోని ప్రతి అంశాన్ని ప్రజలకు వివరించాలన్నారు. మూడోసారి సీఎం కేసీఆర్ ని ముఖ్యమంత్రి చేసుకోవడానికి పార్టీ శ్రేణులు కంకణ బద్ధులు కావాలని అన్నారు. మండల పరిధిలోని గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను గ్రామస్తులతో చర్చించాలని తెలిపారు. ములుగు నియోజకవర్గ ప్రజా మద్దతు పూర్తిగా తమ పార్టీకే ఉందని ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా 50 వేల మెజార్టీ తో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వెంకటాపూర్ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, జడ్పిటిసి గై రుద్రమదేవి అశోక్ , మండల కో ఆప్షన్ సభ్యులు డిసిసిబి డైరెక్టర్లు, ఎంపీటీసీలు సర్పంచులు ఉపసర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

వరంగల్

శనివారం | నవంబర్ 4, 2023 | www.navatelangana.com

సోషల్ మీడియాలో దూషించిన సర్పంచ్ అర్షం బలరాంపై కేసు నమోదు

నవతెలంగాణ-ఆత్మకూర్



పరకాల నియోజకవర్గ ఇన్చార్జ్ ఇనగాల వెంకట్రామిరెడ్డిని దూషిస్తూ ఆడియోను సోషల్ మీడియాలో వైరల్ చేసిన నీరుకుళ్ల సర్పంచ్ అర్షం బలరాం పై కేసు నమోదు చేసినట్లు సీఐ రవిరాజు తెలిపారు. శుక్రవారం రాత్రి పెద్దాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఇనగాల వెంకట్రాంరెడ్డిని అసభ్య పదజాలంతో దూషిస్తున్న ఆడియోను ఆత్మకూర్ ఆల్ పార్టీ గ్రూపులో వైరల్ చేయడంతో ఇనగాల వెంకట్రాంరెడ్డి ఫిర్యాదు మేరకు ఆత్మకూరు సిఐ కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఎవరైనా వ్యక్తిగతంగా దూషించిన దాడులు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆత్మకూర్ సిఐ రవిరాజు హెచ్చరించారు. ఎన్నికల ప్రచారాన్ని ఎవరికి వారు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని అడ్డంకులు సష్టించాలని చూస్తే సహించేది లేదన్నారు.

బ్యాంక్ సిబ్బందే ఆర్థిక వ్యవస్థకు రక్షకులు

- సైబర్ సెల్ ఏసీపీ విజయ్‌కుమార్

నవతెలంగాణ-వరంగల్



విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా, నేడు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ప్రాంతీయ కార్యాలయం వరంగల్ నందు ప్రత్యేక వెబినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైబర్ సెల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ సూచనల మేరకు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారు వి ఏ డబ్ల్యూ-2023 అవినీతికి స్వస్తి చెబుదాం, జాతి సేవకు అంకితం అవుదాం అనే ఇతివృత్తంతో నిర్వహించారు. అవినీతినిర్మూలన, సైబర్ నేరాలపై వెబినార్ వీక్షకులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలకు బలైన బాధితులు వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. దేశ సరిహద్దులకు సైనికులు రక్షణగా ఉంటే ఆర్థిక వ్యవస్థకు బ్యాంక్ సిబ్బంది రక్షణగా ఉంటున్నారని ప్రశంసించారు. ఐఓబీ రీజినల్ మేనేజర్ నారాణయ ప్రసాద్‌నాయక్ మాట్లాడుతూ, అవినీతి అనే పెనుభూతంపై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశప్రగతే యువతకు లక్ష్యం కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ లక్ష్మీనారాయణ, సైబర్ వారియర్ కిషోర్ పాల్గొన్నారు.

ఎన్నికల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి



- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య
- నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశం
- కంట్రోల్ రూమ్ ఆకస్మికంగా పరిశీలన

నవతెలంగాణ-వరంగల్

నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల ఫిర్యాదుల పై తక్షణమే స్పందించాలపా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పిజప్రావీణ్య ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ కంట్రోల్ రూమ్‌ను ఆకస్మికంగా సందర్శించి 24గంటలు పనిచేసేఫిర్యాదుల కేంద్రం, విజిల్, కంట్రోల్ రూం, 1950, సోషల్ మీడియా ఫిర్యాదుల నమోదును పరిశీలించి మరింత సమర్ధంగా నిర్వహించుటకు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు నిష్పక్షపాతంగా స్వేచ్ఛాయుత ప్రశాంత వాతావ రణం లో జరగడంలో జిల్లా ఫిర్యాదుల కేంద్రం, కీలక పాత్ర వహిస్తుందని అన్నారు. ఎన్నికలలో ఓటర్లను ప్రలోభ పెడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చినా మీడి యా లో ఫేక్ న్యూస్ ప్రసారమైన వెంటనే తమ దష్టికి తీసుకురావాలని తెలిపారు. యువత సి-విజిల్ యాప్ ను ఉపయోగించి ఎన్నికల్లో జరిగే అక్రమాలను, ఉల్లంఘనలను తమ దష్టికి తీసు కుని రావాలని, 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలోని సమీకత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం నుండి సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని అన్నారు. అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహిణ, ఇతర ఎన్నికల ఉల్లంఘనలపై లైవ్ ఫోటోలు, వీడియోలు సి - విజిల్ యాప్ ద్వారా పంపాలని సూచించారు. సీ-విజిల్ యాప్ ద్వారా ఇప్పటివరకు 38 కేసులు నమోదు కాగా అన్ని పరిష్కారించామని అన్నారు. ఓటర్ వివరాల కోసం 1950 టోల్ ఫ్రీ నంబర్ కాల్ చేసి తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చు అని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్విలైన్స్ టీం, వెబ్ కెమెరా, మౌంటెడ్ కెమెరాల ద్వారా జిల్లాలో ఎన్ని కల ప్రవర్తన నియామావళి పర్యవేక్షణ వివరాలను క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలోని 3 నియోజకవర్గాలలోని మూడు వాహనాలు షిఫ్ట్‌ల వారీగా నిత్యం పర్యవేక్షిస్తాయని కలెక్టర్ చెప్పారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ వాసుచంద్ర, నోడల్ ఆఫీసర్లు జిల్లా బీసీ, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు పుష్ప, భాగ్యలక్ష్మి, ఏవో శ్రీకాంత్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజ్ కుమార్, కంట్రోల్ రూమ్, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు ఇంటి వద్దనే ఉచిత వైద్య సేవలు

నవతెలంగాణ-ఐనవోలు



రెడ్‌క్రాస్ సొసైటీ, హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యం లో ఐనవోలు మండలం కొండపర్తిలో వద్ధులకు ఉచిత సంచార వాహన వైద్య సేవల ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. శుక్రవారం ఈ ఆరోగ్య శిబిరాన్ని కొండపర్తి సర్పంచ్ కట్కూరి రాజమణి బెన్సన్ ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో వయోవృద్ధులకు ఇంటివద్దనే సేవలనందించేందుకు హనుమకొండ రెడ్‌క్రాస్ సంచార వైద్యశాల సేవలు అందిచడం జరుగుతుందన్నారు. ప్రతీనెల గ్రామానికి వచ్చి క్యాంపు నిర్వహించి వృద్ధులకు బీపీ, షుగర్ రక్తపరీక్షలు చేసి ఉచితంగా నెలకు సరిపడా మందులు అందించటం జరుగుతుందని పాలకవర్గం తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రెడ్ క్రాస్ హనుమకొండ పాలకవర్గానికి కత్ణతలు తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు జి.కిషన్‌రావు, డాక్టర్ టి.మదన్ మోహన్‌రావు, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, జి.గంగాధర్, సాగర్.ఎస్.రజాకార్, కేశోజు రమేష్, పోశాలు, గ్రామస్తులు, వద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఓటుహక్కు ప్రతి ఒక్కరికి వజ్రాయుధం : టీపీవో రాజేష్‌కుమార్

నవతెలంగాణ-వరంగల్



ఓటు హక్కు ప్రతి ఒక్కరికి వజ్రాయుధం అని టౌన్ ప్రాజెక్టు అధికారి కోల రాజేష్ కుమార్ అన్నారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ మెప్మా ఆధ్వర్యం లోఓటు ఆవశ్యకతపైశంభునిపేటలోని ఆర్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో మహిళా సంఘాల సభ్యులకు, ఓబీ మెంబెర్స్‌కు, ఆర్పీలకు, స్థానికులకుఅవగాహన కల్పిం చారు. అలాగే ఓటర్ పోలింగ్‌స్టేషన్ ఏవిధంగా తెలుసు కోవాలో, ఓటును ఏవిధంగా వేయాలో వీడియో, ఆడియో ద్వారా తెలియ జేశారూ. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టౌన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కోలా రాజేష్ కుమార్ హాజరై ఓటు యొక్క ఆవశ్యకతపై అవ గాహన కల్పించారు. అలాగే హాజరైనా వారందరి తో ఓటు హక్కును వినియో గించుకుం టామని ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో టీఎంసీ రమేష్, సీడీపీఓ విశ్వజా, సిఓ ప్రవీణ్, ఆర్పీలు, ఓబీ మెంబెర్స్, సంఘాల సభ్యులు, అంగన్వాడీ టీచర్స్ హాజరైనారు.

గురుకుల విద్యార్థిని ఆత్మహత్య

నవతెలంగాణ-ఖానాపురం



హాస్టల్‌కు వెళ్లి చదువుకోవాలని తల్లి దండ్రులు మందలించడంతో మనస్థాపానికి గురైన విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలోని మనుబోతులగడ్డ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై మాధవ్ గౌడ్ అందించిన వివరాల ప్రకారం షేక్ బిక్కన్ సాబ్ కుమార్తె షేక్ అఫ్రిన (17) నర్సంపేటలోని మైనారిటీ గురుకులంలో ఉంటూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుకుంటుంది. గత సంవత్సరంగా హాస్టల్లో ఉండి చదువుకోనని పలు మార్లు అఫ్రిన తల్లిదండ్రులకు తెలియపరిచింది. ఇటీవల కాలంలో దసరా సెలవులకు ఇంటికి వచ్చిన అఫ్రీన సెలవుల అనంతరం హాస్టల్ కి వెళ్ళనంటూ మొండిపట్టు పట్టింది. ఇదే తరుణంలో తల్లిదండ్రులు ప్రైవేటు కళాశాలలో చదివిస్తే ఎక్కువ ఖర్చులు అవుతాయని, హాస్టల్ కు వెళ్లి చదవాలని అఫ్రినను మందలించారు. మనస్థాపానికి గురైన అఫ్రీన గత మంగళవారం ఉదయం సుమారు 6 గంటల ప్రాంతాల్లో క్రిమిసంహారక మందు సేవించగా తల్లి దండ్రులు గుర్తించి వైద్య నిమిత్తం హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మరణించినట్లు ఎస్సై తెలిపారు. అఫ్రిన తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న బీఆర్ఎస్

- వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్

నవతెలంగాణ-వర్ధన్నపేట



ప్రజల సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న బి అర్ ఎస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో గెలిపించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట నియోజకవర్గం కట్ర్యాల గ్రామానికి చెందిన కాం గ్రెస్ సీనియర్ నాయకులు 4,5 వార్డ్‌మెంబర్లు కేసిఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయన్నారు. పార్టీలోచేరిన వారిలో బండారి సత్తయ్య, మాటూరి మహేందర్, జంపాల రాజు, తీగల రా జకుమార్, కామిండ్ల వెంకన్న, మిట్టపల్లి యాదగిరి, ముత్యాల రమేష్, చిం గల రాజు, కొండ్రాతి దేవేందర్ తదితరులు పార్టీలో చేరడం జరిగిందీ. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుజ్జ సంపత్ రెడ్డి, బైరి కుమారస్వామి, తాటికాయల రాజు, తీగల సమ్మయ్య, కొండేటి మధుకర్, వడ్డే దేవేందర్, ఎల్లయ్య, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

నర్సంపేటలో చెల్లని పైసా పరకాలలో ఎలా చెల్లుతుంది

నవతెలంగాణ-గీసుగొండ



లాల్చీ పైజామా వేసుకుని దిగుమతి అయ్యి గ్రామాల్లో తిరుగుతున్న బీజేపీని మూడు గంటల కరెంటు అన్న కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని ఎమ్మెల్యే చల్లా అన్నారు. ఎమ్మెల్యే చల్లా ప్రచారంలో భాగంగా మండలంలోని కొమ్మాల సూర్య తండా, విశ్వనాధపురం, నంద్యానాయక్, దస్రు తండా గ్రామాలలో పర్యటించారు, గ్రామ ఆడపడుచులు కోలాటాలతో ఎమ్మెల్యే చల్లాను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ 24 గంటల కరెంటు వద్దని మూడు గంటల కరెంటు సరిపోతుంది అన్న కాంగ్రెస్ నాయకులకు గుణపాఠం చెప్పాలని అన్నారు. గతంలో నర్సంపేట, వరంగల్ పశ్చిమ రాజకీయాల్లో చెల్లని పైసా పరకాలలో ఎలా చెల్లుతుంది అని ఎమ్మెల్యే చల్లా రేవూరిని ఎద్దేవా చేశారు. గత తొమ్మిది సంవత్సరాల క్రింద గీసుకొండ ఇప్పుడున్న గీసుకొండ అభివృద్ధిని మీరే గమనించాలని ప్రజలను కోరారు. కెసిఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు గడపగడపకు అందుతున్నాయని అన్నారు, బీఆర్ఎస్ పార్టీని మళ్లీ మూడవసారి కూడా ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలను కోరారు. తండాలను గ్రామ పంచాయతీలు చేసినఘనత బీఆర్ఎస్ పార్టీకే చెందుతుందని ఎమ్మెల్యే చల్లా అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పోలీస్‌ధర్మారావు, మండల అధ్యక్షులు వీరగోని రాజకుమార్, రడం భరత్, సిరిసి శ్రీకాంత్, కోట ప్రమోద్, సర్పంచులు నాగేశ్వరరావు, గోనె మల్లారెడ్డి, పుండ్రు జయపాల్‌రెడ్డి, గాజర్ల గోపి,ఎంపిటిసి బిక్షపతి, జూలూరి లెనిన్ ,పేర్ల శ్రావణ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలోకి పలువురి చేరికలు

మండలంలోని సూర్య తండా, మరియాపురం గ్రామాలకు చెందిన పలువురు బిజెపి, కాంగ్రెస్ నాయ కులకు బీఆర్ఎస్ కండువాగప్పి ఎమ్మెలఏయ చల్లా పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో సూర్య తండా ఆంగోతు రాజు, తిరుపతి, రాహుల్, ఆలు, నరసింహ, అజ్మీర బిక్షపతి, బతుకమ్మ, రాజులు ఉన్నారు.

అఖండ మెజార్టీ తో గెలుస్తా

- పరకాల కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్‌రెడ్డి

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని కొమ్మాల శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రచార పర్యటనలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బాణసంచాలు కాల్చి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ఇంటి ఇలవేల్పు శ్రీ కొమ్మాల నరసింహస్వామి దీవెనలతో పరకాలలో అఖండ మెజార్టీతో గెలుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భీమ గాని సౌజన్య, మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్, నాయకులు చాడ కొమరరెడ్డి, కొమ్ము శ్రీకాంత్, కొండేటి కొమరారెడ్డిలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
4
శనివారం | నవంబర్ 4, 2023 | www.navatelangana.com

ముగ్గురిపై టౌన్ న్యూసెన్స్ యాక్ట్ కేసు నమోదు



నవతెలంగాణ-శాయంపేట

నడిరోడ్డుపై మద్యం సేవించి బీరు సీసాలను పగలగొట్టిన ఘటనలో సిసి పుటే జీల ఆధారంగా ముగ్గురిపై టౌన్ న్యూసెన్స్ యాక్ట్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై డి. దేవేందర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని మాందారిపేట గ్రామ శివా రులోని శ్రీ సాయి వైన్స్ సమీపంలో రోడ్డుపై ఆకతాయిలు గురువారం రాత్రి మద్యం సేవించి బీరుసీసాలను పగలగొట్టారు. పెట్రోలింగ్ చేస్తున్న పెట్రోలింగ్ పార్టీ గుర్తించగా సంఘటన స్థలంలో ఉన్న సిసిపుటేజిల ఆధారంగా తహరాపూర్ గ్రామానికి చెందిన నిమ్మల రాజకుమార్, వడ్లూరి శ్రీధర్, అల్లం దిలీప్ లపై టౌన్ న్యూసెన్స్ యాక్ట్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికలను నేపథ్యంలో శుక్రవారం మండలంలోని కొప్పుల, నేరేడుపల్లి గ్రామాలలో బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (ఆర్మీ) బలగాలతో ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు.

మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి

- ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోంది తెలంగాణ అభివృద్ధి ఆగ కూడదు అంటే బీఆర్ఎస్‌కి అండగా నిలవాలని బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ కోరారు. అదాలత్‌లోని చోటిమసీద్, కేఎల్ఎన్‌రెడ్డి కాలనీలోని షరీఫ్, మసీద్ పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓటును అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో బ్రహ్మరథం పడుతున్న ప్రజలకు కృతజ్ఞతాభివందనాలు తెలుపుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం ప్రతి వాడలో అభివృద్ధి కార్యక్రమాలు నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. ప్రచారంలో భాగంగా ఏ ఇంటింటికి వెళ్లిన అనుహ్యస్పందన లభిస్తుంది అని బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా ఏదో ఒక సంక్షేమం పథకం కింద లబ్ధి పొందామని ప్రజలు అంటున్నారన్నారు. మైనారిటీలకు దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కేసీఆర్ సంక్షేమ పథకాలు అందించారు అని రానున్న రోజుల్లో వారిని ఆర్థికంగా అభివద్ధి చేసేందుకు చర్యలు చేపట్టుతామన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి మైనారిటీల పూర్తి మద్దతు ఉంది అని సంక్షేమ పథకాలలబ్ధిదారులు ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను మరియు అభివద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటేసే విధంగా చొరవ చూపాలి అన్నారు.

వందశాతం ఓటింగ్‌కు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాయక్



నతెలంగాణ-సుబేదారి

హనుమకొండ అర్బన్‌లో వందశాతం ఓటింగ్ జరిగే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సిక్తాపట్నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీతో కలసి శాసన సభ ఎన్నికల్లో పోలింగ్‌శాతం పెంచేందుకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వీప్ ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ ఓటర్లను చైతన్యం చేస్తున్నారన్నారు. నవంబర్ 30న పోలింగ్ ఉండటంతో ఆ రోజు ఓటుహక్కు ఉన్న వారంతా వినియోగించుకోవాలని ముమ్మర ప్రచారం చేయాలని సూచించారు. మారుమూల ప్రాతంలో పోలింగ్ శాతం పెరుగుతుండగా అర్బన్ లో తక్కువగా నమోదవడం ఆందోళన కల్గించే విషయం అన్నారు. ఓటేసేందుకు ఆసక్తి చూపడానికి వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. డిగ్రీ కళాశాల్లో అధికారులు యువతకు అవగాహన కల్పించాలి అని అన్నారు. ఓటింగ్ పెంచేందుకు మిషన్ 29 కింద అర్బన్‌లో 23 డివిజన్లలో 23 మంది అధికారులను నియమించామని అన్నారు. బస్టాండు, రైల్వే స్టేషన్లతో పాటు జనసంచారంఎక్కువగా ఉండే ప్రాంతాల్లోనూ అవగాహన కల్పించాలి అని అన్నారు. పోలింగ్ కేంద్రాలవారిగా ఇంటింటికి సిబ్బంది వెళుతూ రాజ్యాంగం కల్పిం చిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వివరిస్తున్నారు. గేటెడ్ కమ్యూనిటీలో నివసించే వారికీ ఓటు హక్కు పై అవగాహనా కల్పించాలి అని అన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలి అని అన్నారు. ఓటు ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిదని, దానిని సద్వినియోగం చేసుకొని ప్రజలకు సేవ చేసే నాయకుడిని ఎన్నుకోనే విధంగా ప్రజలకు వివరించాలి అని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, నోడల్ అధికారి హరిప్రసాద్, మెప్మా డైరెక్టర్ భద్రునాయక్, సోషల్ వెల్ఫేర్ డిడి నిర్మల, డిటిడబ్ల్యుఓ ప్రేమకళా, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, డిపిఓ జగదీష్, డిఎంహెచ్‌వో సాంబశివరావు, అధికారులు రవీందర్‌సింగ్, శ్రీనివాసరావు, రమేష్ తదితరులు ఓట్ ఫర్ సుర్ అనే కరపత్రాన్ని విడుదల చేశారు.

బెల్ట్ షాపులపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు



నవతెలంగాణ-దామెర

దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊరుగొండలో రెండు బెల్ట్ షాపులపై టాస్కోర్స్ పోలీసులు దాడులు చేసి రూ.4730 లు విలువ చేసే మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. గురువారం రాత్రి ఊరుగొండలో రెండు బెల్ట్‌షాపులపై దాడులు నిర్వహించి చెమ్మల రాజేందర్, గొంది జయపాల్ రెడ్డి, ఇండ్లపై దాడులను నిర్వహించి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని వారిపై కేసులు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ఎ.మధుసూదన్, సీఐ పి.రమేష్, ఎస్ఐ లవన్ కుమార్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

- ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తిక్ మాదిగ



నవతెలంగాణ-కాజీపేట

ఎస్సీల వర్గీకరణ కోసం తాడోపేడో తేల్చు కోవటానికి 11న హైద రాబాద్‌నందు నిర్వహించే మహాసభకు ప్రతి మాదిగ బిడ్డ ఇంటింటికీ తాళాలు వేసి లక్షలాదిగా తరలిరావాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తిక్ మాదిగ పిలుపునిచ్చారు. కాజీపేట మండల కేంద్రంలో ఎంఎస్‌పీ జిల్లా నాయకులు బండారి సురేందర్ మాదిగ అధ్యక్షతన ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించగా కార్యక్రమనికి సందే కార్తీక్‌మాదిగ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ అంతిమ దశకు చేరుకున్న వర్గీకరణ పోరులో మాదిగ, ఉపకులాలను చైతన్యవంతం చేయడంలో 29 ఏళ్ల సుదీర్ఘమైన పోరాటంలో వర్గీకరణ పై చట్టభద్రత కల్పించాలని, గ్రామం, జిల్లా, రాష్ట్రంలో ఉన్న మాదిగ, ఉపకులాలను కలుపుకొని మందకష్ణ మాదిగ నాయకత్వం లో ఉద్యమాన్ని బలోపేత చేస్తూ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న సందర్భంగా ప్రజలందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. మాదిగ ఉపకులాల హక్కుల కొరకు నిర్వహించే మహాసభకు లక్షలాదిగా ప్రజలు వచ్చి సత్తా చాటాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ, హనుమకొండ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ, ఎంఈఎఫ్ జిల్లా ఇన్చార్జ్ చిన్న రాజు మాదిగ, చేతల శివ మాదిగ, వరంగల్ పశ్చిమ నియోజవర్గం ఇంచార్జ్ చిలువేరు ఆశీర్వాదం మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అక్కెనకుంట వెంకటస్వామి, జేరిపోతుల సారంగపని, వెంకటస్వామి, సతీష్, శ్రీవర్ధన్, చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

దళితుల సమస్యల పరిష్కారానికి డిసెంబర్ 4న ఛలో ఢిల్లీ

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు సాంబయ్య



నవతెలంగాణ-కాజీపేట

దళితుల సమస్యల పరిష్కారం కొరకు కోటి సంతకాల సేకరణచేసి డిసెంబర్ 4న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కేవీప్డీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అన్నారు. పాలకులు అనుసరిస్తున్న దళిత వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేవీపీఎస్ చేపడుతున్న సంతకాల కార్యక్రమం శుక్రవారం కాజీపేట అంబేద్కర్‌నగర్‌లో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, మండల అధ్యక్షులు గడ్డం అశోక్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓరుగంటి సాంబయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ స్థానంలో మను అధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్న బీజేపీని తిరిగి అధికారంలో రాకుండా ఓడించడం ద్వారానే రాజ్యాంగాన్ని కాపాడు కోగలమన్నారు. అట్టడుగువర్గాలైన దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం ప్రజా, సమాజిక సంఘాల ఆధ్వర్యంలో కోటిసంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించి డిసెంబర్ 4న ఛలో ఢిల్లీకి తరలిరావాలన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల మీద పెద్ద ఎత్తున దాడులు దౌర్జన్యాలు పెరిగాయని అన్నారు. బాధితులకు రక్షణగా నిలవాల్సిన ప్రభుత్వం దాడులు దౌర్జన్యాలకు తెగబడుతున్న పెత్తందారులకు కొమ్ముకాస్తుందన్నారు. భారత రాజ్యాంగహక్కులను అమలు చేయడానికి నరేంద్రమోడీ ప్రభుత్వం సిద్ధపడటం లేదని, దళితుల సమస్యలను ఎన్నికల ఏజెండాలో చేర్చి వాటి పరిష్కారానికి కషి చేయాలని డిమాండ్ చే శారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల నాయ కులు వెంకటస్వామి, మహేష్, విగ్నేష్, రాజయ్య, కష్ణ, గణేష్,సారయ్య, వస్కుల వెంకటస్వామిలు పాల్గొన్నారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-కాజీపేట

రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం కాజీపేట జీఆర్‌పీ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కాజీపేట రైల్వే స్టేషన్ పరిధిలోని కడిపికొండ బ్రిడ్జి కింద వాషింగ్ లూప్ లైన్ లో ఒక గుర్తు తెలియని 35 నుండి 40 మధ్య వయసు కలిగిన వ్యక్తి ఉదయం 6 గంటల సమయం కంటే ముందు గుర్తుతెలియని రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడు కుడిచేతిపై ఎంపీ, పింకీ పచ్చబొట్టు, ఛాతిపై పుట్టుమచ్చలు కలిగి ఉన్నాడని తెలిపారు. మృతదేహాన్ని ఎంజీఎంకు తరలించి మార్చురీలో భద్రపరిచి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే కాజీపేట జీఆర్‌పీలను సంప్రదించాలన్నారు.

ఎస్ఈఏఎస్ సెంటర్‌ను సందర్శించిన అధికారులు

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించేం దుకు స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వే (ఎస్ఈఏఎస్) పరీక్ష మూడవ తరగతి విద్యార్థుల కోసం ఈ పరీక్ష సెంటర్ ను ఏర్పాటు చేశారు. పరీక్ష జరుగుతున్న సెంటర్ ను బ్లాక్ లెవెల్ కో-ఆర్డినేటర్ (బిఎల్ఒసి) హనుమంతురావు సందర్శించి సెంటర్ నిర్వహణ తీరును, పరీక్ష విధానంను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. అలాగే పరకాల ఏసిపి కిషోర్ కుమార్ పాఠశాలను సందర్శించి విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన విధంగా మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.

ఈ సందర్భంగా బీఎల్ఓసి వెంట పాఠశాల హెచ్ఎం అచ్చ సుదర్శన్, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ మైతిలి, సీఆర్‌పీ రఘుపతి , ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి ఉన్నారు.

వరంగల్ పశ్చిమలో గెలుపు నాదే : జంగా



నవతెలంగాణ-హన్మకొండ

రాబోయే ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలుపు నాదేనని మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. హనుమకొండ హంటర్ రోడ్‌లోని విష్ణుప్రియ గార్డెన్‌లో పశ్చిమ నియోజకవర్గ అనుచరులు, కార్యకర్తలతో జంగారాఘవరెడ్డి శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయిన నాయ కుడికి కాంగ్రెస్ టికెట్ ఇవ్వడం హాస్యాస్పదమన్నారు. కాంగ్రెస్‌కు ఓటేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, నాకు ఇండిపెండెంట్‌గా పోటీచేసి గెలిచేసత్తాఉందని, కాంగ్రెస్ అధిష్ఠానం ఇప్పటికైనా ఆలోచించి టికెట్ కేటాయిస్తే తప్పకుండా గెలిచి చూపిస్తానన్నారు. ఒకవేళ టికెట్ ఇవ్వకుంటే ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌పార్టీ నుంచి పోటీలో ఉంటానని జంగా రాఘవ రెడ్డి స్పష్టం చేశారు. తనను ఆద రించి పశ్చిమ నియో జకవర్గ ప్రజలు గెలిపిస్తే తన సొంత నిధులు రూ.50 కోట్లతో 100 పడకల ఆసుపత్రి నిర్మిస్తానన్నారు. ప్రతి డివిజన్‌లో కమ్యూనిటీ హాల్ కట్టి స్తానని హామీ ఇచ్చారు. నియో జకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ ప్రెసిడెంట్ కట్ల శ్రీనివాస్, కార్పొరేటర్లు, మాజీకార్పొరేటర్లు జంగా అభిమానులు, నాయ కులు మహిళలు, పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

c
m
y
k

నవతెలంగాణ

మహబూబాబాద్

శనివారం | నవంబర్ 4, 2023 | www.navatelangana.com

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు : మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర



కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం పోచంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యులు కనుకుంట్ల నరేష్, యూత్ నాయకులు మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, బీఆర్ఎస్‌లో చేరిన నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, సోమేశ్వర్ రావు, సుధగాని మనోహర్, సమ్మయ్య, యూత్ నాయకులు రాంపెల్లి హరీష్, సుధగాని అశోక్, సుధగాని శ్రీకాంత్ పాల్గొన్నారు.



మానుకోటలో గులాబీ జెండా ఎగరవేస్తాం

- ముఖ్యమంత్రిని విమర్శించే హక్కు ఈటెలకు లేదు
- మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-గూడూరు

ఎన్నికల్లో తప్పక మానుకోటలో గులాబీ జెండా ఎగరవేసి మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని, ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విమర్శించే నైతిక హక్కు ఈటెల రాజేందర్‌కు లేదు అని హెచ్చరించారు. శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మంత్రి సత్యవతి మాట్లాడుతూ ముఖ్యమంత్రిపై బిజెపి నాయకులు విమర్శలు చేయడం సరికాదన్నారు, బీసీ ముఖ్యమంత్రి చేస్తామని గొప్పలు చెప్పుకున్న బిజెపి పార్టీ మొదట కేంద్రంలో బీసీ సంక్షేమం కోసం ఏమి చేశారో ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ముఖ్యమంత్రి దయవల్ల ఎన్నో పదవులు అనుభవించిన ఎన్నో అక్రమాలకు పాల్పడిన ఈటెల రాజేందర్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశ్నించడంతో బయటకు వెళ్లి బిజెపిలో చేరి నేడు బిజెపి జపం చేస్తున్న మాట వాస్తవం కాదా..? ప్రజల సంక్షేమం కోసం ప్రతినిత్యం తపించే ముఖ్యమంత్రి పై విమర్శలు చేయడం ఏమిటని మంత్రి ప్రశ్నించారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. గిరిజన ప్రాంతాలలో ఎన్నో ఏళ్ల నుండి పెండింగ్‌లో ఉన్న పోడు భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన రైతులకు పట్టా పాస్ బుక్కులు, రైతు బీమా వర్తింపజేసిన ఘనత కేసీఆర్ దేనినని గుర్తు చేశారు. ఎన్నికలు వచ్చినప్పుడు వలస పక్షుల రాజకీయ నాయకులు వచ్చి మాయమాటలు చెప్తారని ఎవరైతే ప్రజలకు న్యాయం చేస్తారో మీరే నిర్ణయించుకోవాలన్నారు. మూడోసారి మహబూబాబాద్‌లో టిఆర్ఎస్ జెండా ఎగరవేసి శంకర్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని భీమ వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీ కవిత, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జెడ్పి ఆప్షన్ నెంబర్ ఎండి కాసిం, మండల పార్టీ అధ్యక్షులు వెంకట కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ ఆర వీరన్న, మండల సర్పంచ్‌లు ముక్క లక్ష్మణరావు, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ పాల్గొన్నారు.

ఎలక్షన్‌లో బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలి

నవతెలంగాణ-గార్ల



పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో దళిత, గిరిజన బంధు, గృహలక్ష్మి, డబుల్ బెడ్ రూం ఇండ్లు, పోడు భూములకు పట్టాలు ఇవ్వ ని సియం కేసీఆర్ ఎలక్షన్- సెలక్షన్-కలెక్షన్‌ల కోసం మరో సారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్న బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని మాజీ ఎంపి, బిజెపి నియోజకవర్గ అభ్యర్థి ధారావత్ రవీందర్ నాయక్ కోరారు. స్దానిక మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయాన్ని శుక్రవారం స్దానిక బిజెపి నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ తాను వరంగల్ ఎంపిగా ఉన్న కాలంలో సియం కేసీఆర్ యూత్ కాంగ్రెస్ నాయకులుగా ఉండి దుబాయ్‌లో పైరవీలు చేస్తూ ఉన్నాడని, తాను విద్యార్థి దశలోనే లంబాడీలు, ఎరుకల కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని పోరాటం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ మోర్చా కార్యదర్శి రావూక విమల్ కుమార్, రాష్ట్ర నాయకులు రాంరెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు సోమన్న, మండలాధ్యక్షుడు జస్వంత్ ఠాకూర్, జిల్లా, నియోజకవర్గ, జె.శ్రీను, ఎ.రాము, గోపి,టి.నాగరాజు, నాగేంద్రబాబు, గుగులోత్ దేవా,బుజ్జి బాబు, కె.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మూడో సారి కేసీఆర్ ప్రభుత్వాన్ని గెలిపించాలి

నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ మానుకోట ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ గెలుపు కోసం గ్రామంలోని 60, 63వ బూత్‌లో ఇనుగుర్తి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి ఉప సర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్, సోషల్ మీడియా, యూత్ ఇంచార్జి దార్ల భాస్కర్, వార్డు సభ్యులు పప్పుల వసంత యాకన్నల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం గురించి వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థి మురళీ నాయక్‌ను గెలిపిస్తే మళ్ళీ గడీల పాలనే శరణ్యమన్నారు. శంకర్ నాయక్ మూడోసారి ముచ్చటగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వేముల శ్రీను, గుండ్రపల్లి శ్రీనివాస్, లింగాల శ్రీను, నాగేల్లి మురళి, కొనకటి మహేందర్, బొబ్బిలి మల్లారెడ్డి, పెండ్లి మహేందర్, పప్పుల కుమార స్వామి, ఎలమద్రి ప్రభాకర్, నాగెల్లి కిరణ్ కుమార్, ఎర్రం మంగమ్మ, బేతమల్ల మనోజ్, నాగెల్లి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్యా నాయక్ గెలుపు కోసం సమన్వయంతో పని చేయాలి

- తన అనుచర వర్గానికి హితబోధన చేసిన మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-మరిపెడ



సీనియర్ శాసనసభ్యులు, బీఆర్ఎస్ డోర్నకల్ నియోజకవర్గ అభ్యర్థి రెడ్యా నాయక్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తన అనుచర వర్గానికి పిలుపు నిచ్చారు. శుక్రవారం మండలంలోని ఎడ్జర్ల గ్రామంలో సత్యవతి అనుచరులతో కలిసి నిర్వహించిన సమన్వయ సమావేశానికి మహబూబాద్ ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. అంతకుముందే తన కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకున్న మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే రెడ్యానాయక్ ముందు కొన్ని ప్రతిపాదనలు ప్రస్తావించారు. గత ఎన్నికలో తమ కార్యకర్తలు మీ గెలుపు కోసం కృషి చేయలేదని వచ్చిన ఆరోపణలను వార్తలను ఆమె కొట్టి పారేశారు. ఎవరు ఏ పార్టీలో నుండి వచ్చిన అందరం కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములం అవుతున్నా విషయం మర్చిపోవద్దన్నారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్ కావాలంటే పంతాలు... పట్టింపులు... పక్కనపెట్టి బిఆర్ఎస్ గెలుపు కోసం అందరం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.నేను అందుబాటులో ఉన్న లేకున్నా డోర్నకల్ నియోజకవర్గంలో నా కోసం పరితపించే కార్యకర్తలు ఉండడం నా అదృష్టమని మంత్రి తన అనుచర వర్గాన్ని ఆమె అభినందించుకున్నారు.

సోషల్ మీడియా వార్తలు నమ్మకండి : ఎమ్మెల్యే రెడ్యా నాయక్

బీఆర్ఎస్ ప్రభుత్వం పైన సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను నమ్మవద్దని వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమే అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసకారి మాటలను నమ్మవద్దన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో సత్యవతి రాథోడ్ సహచరులందరూ మనస్ఫూర్తిగా నాకు సహకరిస్తే వందకి 100% డోర్నకల్ నియోజకవర్గం నుండి గెలిచి తీరుతామని రెడ్యా నాయక్ ధీమా వ్యక్తం చేశారు. రాజకీయాలు మాకు కొత్తేమి కాదని మా నాన్న నాకు నేర్పిన రాజకీయ ఒనామాలే.. నన్ను ఇంతటి వాడిని చేశాయన్నారు. మానుకోట ఎంపీ మాలోత్ కవిత మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో డోర్నకల్ ఆడబిడ్డగా సమన్వయకర్తగా సీఎం కేసీఆర్ నియమించారని వారి ఆదేశాల మేరకు పనిచేస్తామాన్నరు. మీరందరూ దీవించి మా నాన్నను గెలిపించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు యాకూబ్ పాషా, కురవి జెడ్పిటిసి బండి వెంకటరెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శ్రీరామ్ నాయక్, నూకల శ్రీ రంగారెడ్డి, తాళ్లూరి రామయ్య, కొంపల్లి శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, బిఆర్ఎస్ నాయకులు గుగులోతు రాంబాబు, పానుగోత్ రామ్ లాల్, తేజవత్ రవీందర్, కాలం రవీందర్ రెడ్డి, గంధసిరి అంబరీష, మేంచు అశోక్, కొమ్మినేని రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

- ప్రచారంలో బ్రహ్మరథం పడుతున్న గ్రామాలు

నవతెలంగాణ-గార్ల



సీఎం కేసీఆర్ సహకారంతో ఇల్లందు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసానని నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థిగా తనను ఆశీర్వదించాలని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా అన్నారు. మండల పరిధిలోని పుల్లూరు, బిఆర్ఎన్ తండ, రాజు తండ, కోట్యానాయక్‌తండ, పోచారం పంచాయతీలలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అంగోత్ బిందుతో కలిసి శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లూరులోని బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హరిప్రియా మాట్లాడుతూ రైతులకు రైతు బంధు, రైతు భీమా, ఉచిత కరెంటు, ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్, బిసి బంధు, దళిత బంధు, గృహలక్ష్మి ఇండ్లు ఇస్తున్న ఘనత కెసిఆర్‌దే అని చెప్పారు. అనేక దశాబ్దాల పాటు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న మండలాన్ని అనేక రకాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని కాంగ్రెస్, బిజెపిలకు ఓట్లు వేస్తే మళ్ళీ దశాబ్దాల పాటు అభివృద్ధికి దూరమవుతామని, ప్రజలు ప్రలోభాలకు తలొగ్గకుండ అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే హరిప్రియాను అయా గ్రామాల మహిళలు బొట్లు పెట్టి, పూలు చల్లుతూ గ్రామాలలోకి ఘనంగా స్వాగతం పలికారు. ఈ ప్రచారంలో ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, అయా సర్పంచ్‌లు మాళోత్ జ్యోతి,బి.ప్రవల్లిక, భూక్య రాంబాయి, బానోత్ శ్రీను, భూక్య మోతీలాల్, సర్పంచ్‌లు,ఎంపిటీసిలు రత్నావత్ శంకర్, శీలం శెట్టి రమేష్, బి.మంజుల, కోఅప్షన్ సభ్యులు ఖదీర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, కార్యదర్శి ఎల్.ఉమేష్, నాయకులు పానుగంటి రాధాకృష్ణ, బి.మురళీ,యం.శ్రీనివాస్, యం.శంకర్, బి.హరిలాల్, లక్ష్మారెడ్డి, నరసింహ,ఉప సర్పంచ్ సిహెచ్ నాగరాజు, భాస్కరరావు, కొండల్ రావు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

కోడ్ ఉల్లంఘన కేసు నమోదు

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలో గురువారం బీజేపీ సభలో ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించినందుకు ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ రాణా ప్రతాప్ తెలిపారు. ఎలక్షన్ కోడ్ ఎవరు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గొప్ప నిర్ణయం తీసుకున్న షర్మిలా


నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఓడించేందుకు ఓట్ల చీలికను నివారించేందుకు ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉండేందుకు పార్టీలోని అందరు నాయకుల అభిప్రాయం మేరకు కాంగ్రెస్‌కు పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు నిర్ణయం తీసుకున్న నిర్ణయంపై మండల ప్రజల తరుపున మండలాధ్యక్షులు నరేష్ ధన్యవాదాలు తెలిపారు.

నూతన కార్యదర్శులకు సన్మానం

నవతెలంగాణ-బయ్యారం


నూతనంగా ఎన్నుకోబడిన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు భూక్య ప్రవీణ్ నాయక్, వీరారెడ్డిలకు శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



పత్తికి కనీస మద్ధతు ధర కల్పించాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న, జిల్లా సహాయ కార్యదర్శి నల్లపు సుధాకర్

నవతెలంగాణ-మహబూబాబాద్



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాల ద్వారా రైతుల పంటలు సరిగా పడటం లేదని, పండిన పంటకు కనీసం మద్దతు ధర ప్రకటించకుండా రైతుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని పత్తికి కనీస మద్దతు ధర క్వింటాకు 120 ప్రకటించాలని రైతు జిల్లా అధ్యక్షులు గునీగంటి రాజన్న, జిల్లా సహాయ కార్యదర్శి నాళ్లపు సుధాకర్ అన్నారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి అనంతరం రైతులతో మాట్లాడుతూ పత్తికి కనీసం 12000 క్వింటాకు కల్పించాలని, అదేవిధంగా పత్తి రైతుల కలిసి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. రైతులకు సిసిఐ కేంద్రం ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలో ఉన్న పత్తి రైతులు పెట్టుబడులు పెట్టి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. దాంతో పాటు నకిలీ విత్తనాలు, పురుగుల మందులు ఎరువులు దందా చేస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కనీసం ఇప్పటివరకు రైతు సంక్షేమ అధికారులు పట్టించుకోకుండా ప్రభుత్వం పట్టించుకోకుండా రైతులను మోసం చేస్తున్నారని తెలిపారు. రైతులకు రుణమాఫీ ఇంతవరకు చేయలేదని, రానున్న ఎలక్షన్‌లో తప్పకుండా రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రభుత్వాలను ఓడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరన్న, బానోతు మాలు, నల్ల భూపాల్ రెడ్డి, మూసయ్య లక్ష్మమ్మ లాల్ సింగ్, శక్రు తదితర రైతులు పాల్గొన్నారు.

అక్రమ రవాణాను అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ

ఎన్నికల సందర్భంగా జిల్లాలోకి అక్రమ మద్యం, డబ్బు తదితర వస్తువులు రవాణాను అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివలింగయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం జనగామ జిల్లా ప్రారంభం అయ్యే పెంబర్తి, జీడికల్లు క్రాస్ రోడ్డు గ్రామాలలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలుసజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.అందులో భాగంగానే సజావుగా ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాకు కేంద్ర బలగాలు వచ్చాయన్నారు. చెక్‌పోస్టుల వద్ద పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.చెక్ పోస్టులలో విడుతల వారీగా సిబ్బంది 24, గంటలు విధులు నిర్వహించాలని రిజిస్టర్లు, రికార్డులు పక్కాగా నిర్వహించాలన్నారు.వీడియో సర్వే లైన్స్ సిస్టం ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చిత్రీకరించాలన్నారు.ఇప్పటివరకు తనిఖీ చేసి సీజింగ్ చేసిన వస్తువులు, డబ్బు తదితర అంశాలపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎన్నికల నోడల్ ఆఫీసర్స్ డిఎంఓ నరేందర్ రెడ్డి, డిఆర్‌డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్, మొగులప్ప తదితరులు ఉన్నారు.

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే : కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



మరో నెల రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తోందని, అధికారంలోకి రాగానే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని మాజీ శాసన సభ్యులు, డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తెల్లవారుజామున మున్సిపల్ కార్మికులు విధుల్లోకి వెళ్తున్న సమయంలోనే స్థానిక రైల్వేస్టేషన్ వద్ద వారితో సమావేశమయ్యారు. అనంతరం నాయకులతో కలిసి ఆర్టీసి డిపో వద్ద కార్మికులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో కార్మికులు జీతాలు అందక దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారని, మరో నెల రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతోందని, అధికారంలోకి రాగానే వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్‌లు వేమళ్ళ సత్యనారాయణ రెడ్డి, ఎర్రమల్ల సుధాకర్, మాజీ కౌన్సిలర్లు రాందయాకర్‌రెడ్డి, మేడె శ్రీను, అన్వర్, 16వ వార్డు కౌన్సిలర్ గాదెపాక రాంచంద్రం, లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి ఆలేటి సిద్దిరాములు, బొట్ల నర్సింగరావు, జాయ మల్లేశం, సిద్దులు పాల్గొన్నారు.

21వ వార్డులో గడప గడపకు కాంగ్రెస్

పట్టణంలోని 21వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తరుపున కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ మద్దతు కోరారు. బోరెల్లి సిద్దులు, సంపత్, మల్లేశ్, ఐలయ్య, భాస్కర్, రాజు అంజనేయులు, వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు. జిల్లా పార్టీ కార్యాలంయలో శుక్రవారం నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరగా యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని వారిని కోరారు.


రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

మాజీ శాసనసభ్యులు, డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. వారందరికి రేవంత్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మాజీ ఎంపిపి, జాక్ చైర్మెన్ రామగళ్ళ పరమేశ్వర్, చేర్యాల మార్కెట్ మాజీ చైర్మెన్ పుర్మ ఆగంరెడ్డి, మద్దూరు మండలం రేబర్తి పిఎసిఎస్ మాజీ చైర్మెన్ కేమిడి రమేష్‌రెడ్డి, అడ్వకేట్ అనంతుల నరేందర్, మాజీ సర్పంచ్ సందిటి లక్ష్మారెడ్డి, ఎం.డి.లాల్, బిజెపి నాయకులు బద్దిపడుగ శ్రీనివాస్‌రెడ్డి, జెఎసి నాయకులు గద్దల మహేందర్ తదితరులు కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూరు జెడ్పీటిసి గిరి కొండల్‌రెడ్డి, కౌన్సిలర్ తార యాదగిరి, ఆలేటి సిద్దిరాములు, రాగుల శ్రీనివాస్‌రెడ్డి, రాకేష్, కృష్ణ, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందు దొందే

- బీజేపీ అభ్యర్థి విజయ రామారావు

నవతెలంగాణ-రఘునాథపల్లి



బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందు దొందేనని, ఆ పార్టీలకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని భారతీయ జనతా పార్టీ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ అభ్యర్థి గుండె విజయరామారావు అన్నారు. శుక్రవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని, దేశవ్యాప్తంగా బిజెపి గాలి వీస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కచ్చితంగా బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ కేసీఆర్ పాలనకు ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ ద్రోహి కడియం శ్రీహరిని చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి హైదరాబాదులో ఉంటూ ఎన్నికల నేపథ్యంలో అప్పుడప్పుడు వస్తుందని ఆయన ఆరోపించారు. ఒకసారి అవకాశం ఇవ్వండి తన సత్తా చూపిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కవాటి ముత్యాలు, వాల్లాల వెంకటేష్. వల్లాల ఉపేందర్, మరకాల వెంకటరెడ్డి, కల్వగురి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికే పట్టం కట్టండి



- తండాల తలరాతలు మార్చిన ఘనత కెసిఆర్ దే
- కాంగ్రెస్ మాయ మాటలను నమ్మి మోసపోవద్దు
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి

కోట్లాది రూపాయలను వెచ్చించి గ్రామాలను అభివృద్ధి చేశామని, చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు మరోమారు బిఆర్ఎస్‌కు పట్టం కట్టాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని దుబ్బ తండా ఎస్సి గుడికుంట తండా గోపాలపురం నారబోయిన గూడెం గ్రామాల్లో తండా బాటతో పాటు ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం తండాలను గ్రామాలను సర్వతో ముఖాభివృద్ధి చేశామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతిపంచాయతీని అభివృద్ధిలో పరుగులు పెట్టించామని అన్నారు. తండాల తలరాత మార్చిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కిందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పాలకులు గ్రామాలను తండాలను పట్టించుకోలేదని, ఎన్నికల సందర్భంలో ఓట్ల కోసం మాత్రమే పాకులాడారని విమర్శించారు.సాగునీటితో పాలకుర్తి నియోజకవర్గం సస్యశ్యామలంగా మారిందని తెలిపారు. ఎన్నికల అనంతరం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు ఉత్తవేనని, కాంగ్రెస్ మోసాలను ప్రజలు నమ్మి మోసపోవద్దని కోరారు. గిరిజనుల మధ్య చిచ్చు పెట్టేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నాడని ఆరోపించారు. సబండవర్గాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ కష్టాలు తప్పవని, చీకటి రోజులు వస్తాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో గోసపడ్డ గిరిజనులే బిఆర్ఎస్ పాలనలో సంతోషంగా ఉన్నారన్నారు.

అనంతరం మండలంలోని గూడూరు తీగారం గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ ముఖ్య నాయకులతో మండల కేంద్రంలో గల బిఆర్ఎస్ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులతో పాటు ఆయా గ్రామాల గ్రామ పార్టీఅధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచ్‌లు ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

- అన్ని వర్గాల చూపు బీఆర్ఎస్ వైపు
- బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి

నవతెలంగాణ-రఘునాథపల్లి

తెలంగాణ రాష్ట్రం సీఎం కెసిఆర్‌తోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారని, ఒకసారి అవకాశం ఇవ్వండి, నా మార్కు చూపిస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం రఘునాథపల్లి మండలం పత్తేశాపురం, ఇబ్రహీంపురం,లక్ష్మీ తండా, రామచంద్ర గూడెం గ్రామాలలో కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కడియం శ్రీహరి మాట్లాడుతూ కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలు చూసి అన్ని వర్గాల ప్రజలు, మేధావులు పార్టీలో చేరుతున్నారని, ఈసారి కచ్చితంగామళ్ళీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఒకసారి స్టేషన్ ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే తన సత్తా ఏందో చూపిస్తానని, అన్ని వర్గాల జీవితాల్లో వెలుగు నింపేందుకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని ఆయన వివరించారు. ప్రతిపక్ష పార్టీల నేతలు హైదరాబాదులో ఉంటూ ఎన్నికల ముందు వస్తారని ఆరోపించారు. నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు మారుజోడు రాంబాబు, కుమార్‌గౌడ్, బోల్లం మణికంఠ, నామాల బుచ్చయ్యగౌడ్, వారాల రమేష్ యాదవ్, మట్లపల్లి సునీత, రమ్య బాబురావు, మమత, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

లింగాలఘనపురం : మండలంలోని నాగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గ్రామ అధ్యక్షుడు గొరిగి అనిల్, మాజీ సర్పంచ్ గొరిగి మాధార్, జిల్లా నాయకులు భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కడియం సమక్షంలో కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి కౌడ ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు రాజు, మహేష్, మధు, భాస్కర్, మహేష్, శ్రీహరి, రమేష్, ప్రవీణ్, భాస్కర్, పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, జి.శ్రీనివాస్ రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

కడియం శ్రీహరికే మా మద్దతు

స్టేషన్‌ఘనపూర్ : బీఆర్ఎస్‌ని యోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరికే తమ పూర్తి అందిస్తామని చిల్పూర్ మండలం పల్లగుట్ట శివారు మారేపల్లి గూడెం గ్రామస్థులు అన్నారు. శుక్రవారం చిల్పూర్ గుట్ట దేవస్థాన చైర్మన్, క్లస్టర్ ఇంచార్జీ పొట్లపల్లి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు రత్నాకర్‌రెడ్డి, గుర్రపు నర్సయ్య, మచ్చ ఇద్దమయ్య, ఎల్లయ్య, హరిబాబు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్ నాయకులు...


జఫర్‌గడ్ : మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన నాయకులు శుక్రవారం కడియం శ్రీహరిని మార్కెట్ డైరెక్టర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో తిమ్మపూర్ గ్రామ ప్రజలు కలిసి మద్దతు తెలిపారు.ఆయన విజయం కోసం కృషి చేస్తామని అన్నారు. భారీ మెజార్టీతో గెలిపిస్తామని జఫర్‌గడ్ మండలం తిమ్మపూర్ గ్రామ ప్రజలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అశోక్, మాజీ ఉప సర్పంచ్ నక్క మల్లేష్ యాదవ్, టిఆర్ఎస్ సీనియర్ లీడర్ పెంతల మల్లయ్య, నరసయ్య, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ పులి యాకనాదం, పులి మల్లయ్య బాలయ్య, ఎల్లయ్య, స్వామి, రత్నం, పులి సమ్మయ్య, వార్డ్ నెంబర్స్ బక్కం మమతరాజు, కోడిమాల రాధిక రాజు, యకానాధం, ఎల్లయ్యసత్తయ్య, సతీష్, రాకేష్, మహేష్, యాతం రాజు, గ్రామ మహిళా సంఘం నాయకురాలు మరియు మహిళలు పెద్ద ఎత్తున భారీగా తరలి వెళ్లి కడియం శ్రీహరికి మద్దతు తెలపడం జరిగింది.

సింగపురం ఇందిరను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

- గ్రామ గ్రామాన కాంగ్రెస్ ప్రచారం
- కాంగ్రెస్ అభ్యర్థి ఇందిర

నవతెలంగాణ-రఘునాథపల్లి

కేంద్రంలో బిజెపి, తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కార్ పాలనకు చరమగీతం పాడాలని, మహిళనైన తనకు ఒకసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర తెలిపారు. శుక్రవారం గబ్బెట, కోడూరు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరారు. ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య, ఎమ్మెల్సీ ప్రస్తుత అభ్యర్థి కడియం శ్రీహరి ఎలాంటి అభివృద్ధి చేయలేదని, ఇద్దరూ అవినీతికి నిదర్శమని ఆమె ఆరోపించారు. కడియం శ్రీహరి నాయకత్వంలో 100 మంది దళిత యువకులు ఎన్కౌంటర్లో మృతి చెందారని ఆరోపించారు. ఎన్కౌంటర్ల సష్టికర్త కడియంని ఈసారి ఓడించాలని ఆమె పిలుపు నిచ్చారు. డాక్టర్ రాజయ్య కడియం శ్రీహరి ఇద్దరు అన్నదమ్ములేనని, ప్రజలు వారిని నమ్మరని ఆమె అన్నారు. ఒకసారి అవకాశం ఇవ్వండి అందుబాటులో ఉంటా అభివృద్ధి చేస్తా, పేద ప్రజలకు, మహిళలకు సేవలు అందిస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లింగాల జగదీశ్ చందర్ రెడ్డి, మేకల వరలక్ష్మి నరేందర్, గాదే రమేష్, మినుముల యాదవ రెడ్డి, ఎంపీటీసీ శిరీష సురేష్, తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు రమేష్ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్,



పరకాల మాజీ ఎమ్మెల్యే మంద సాయిలు తనయుడు మంద రమేష్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిరా నాయకత్వంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం పనిచేస్తానని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం | నవంబర్ 4, 2023 | www.navatelangana.com

జయశంకర్ జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు : ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నేటి నుంచి ఈనెల 30 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలీసు యాక్ట్ ప్రకారం పోలీసు అధికా రుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీ లు, పబ్లిక్ మీటింగ్‌లు,



సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి ఈ విషయంలో సహకరించాలని అనారు. శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు ప్రజలు సహకారం అందించాలని కోరారు.

బీఆర్ఎస్ సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-టేకుమట్ల



మండలంలోని బండపల్లి గ్రామ సర్పంచ్ నామని రాజేందర్‌తోపాటు బండపల్లి, గుమ్మడవెల్లి గ్రామాల్లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శుక్రవారం భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గండ్ర సత్యనారాయణరావు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న సర్పంచ్ రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదవారు పేదవారు లాగానే, ధనికులు మరింత ధనికంగా అభివద్ధి చెందడం జరుగుతున్నది అన్నారు. జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సత్యనారాయణ గెలుపు కొరకు అహర్నిశలు కష్టపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



నియంత పాలనకు చరమ గీతం పాడాలి

: చెట్టుపల్లి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మంగపేట

దళితులకు రాజ్యాధి కారం అప్పగిస్తామని బీరాలు పలికి అధికారం చేజిక్కగానే కుటుంబ పాలనకు తెరతీసిన కేసీఆర్ నియంత పాలనకు ప్రజలు చరమ గీతం పాడాలని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ మండల శాఖ అధ్యక్షుడు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని రాజుపేట గ్రామంలో ఆ పార్టీ నాయకులు పల్లికొండ యాదగిరి, క్లస్టర్ ఇంచార్జి గంగెర్ల రాజారత్నంల ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ రాజాకర్లను మించిన నియంతల్లా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ పాలన పట్ల రాష్ట్ర ప్రజలు విసుగు చెంది పాలనలో మార్పు కోరుకుంటున్నారని అన్నారు. దళిత ద్రోహి కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ప్రజలకు నిధులు, ఉద్యోగాలు లేవని దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రైతులు, ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. జరగబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మెజారిటీతో గెలిపించుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం బీఆర్ఎస్‌కి చెందిన సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు,మండల సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి కాంగ్రెస్ : నాయకులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



పేదల పక్షపాతి కాంగ్రెస్ పార్టీని మండల కాంగ్రెస్ నాయ కులు అన్నారు. జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మాజీ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదే శాల మేరకు శుక్రవారం మండ లంలోని మల్లారం, రుద్రారం, తాడిచెర్ల, ఎడ్లపల్లి గ్రామాల్లో మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య ఆధ్వ ర్యంలో ఇంటింటా ఆరు గ్యారంటీలపై ప్రచారం నిర్వహించారు. నిరుపేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు. పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతి రావు, సంగ్గెం రమేష్, సర్పంచ్ జనగామ స్వరూప బాపు, జంగిడి శ్రీనివాస్, బొబ్బిలి రాజు, కేశారపు చెంద్రయ్య, జంగిడి సమ్మయ్య, బండి స్వామి, బండి సుధాకర్, ఇందారపు ప్రభాకర్,నదయ్య,తూటి దేవేందర్, రాజునాయక్, రూపేస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి చిరునామా బీఆర్ఎస్ : బడే నాగజ్యోతి

నవతెలంగాణ-మంగపేట

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన బీఆర్ఎస్ అభివృద్ధికి చిరునామాగా నిలిచిందని ములుగు నియోజక వర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. శుక్రవారం మండలంలోని చుంచుపల్లి, రామచంద్రునిపేట, నిమ్మగూడెం, థోమెడ, కత్తిగూడెం,బ్రహ్మణపల్లి, రాజుపేట, వాగొడ్డుగూడెం గ్రామాలలో ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, జిల్లా నాయకుడు వత్సవాయి శ్రీధర్ వర్మల నేతృత్వంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి హాజరైన నాగజ్యోతికి ఆయా గ్రామాల ప్రజలు, హారతులు, బతుకమ్మలతో ఎదురేగి ఘన స్వాగతం పలికి తమ అభి



మానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల ప్రేమాభిమానాలకు వెలకట్ట లేమని, కేవలం ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి మాత్రమే కృతజ్ఞతలు తెలుపగలమన్నారు. కేసీఆర్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ప్రకటించిన మానిఫెస్టో పేద ప్రజల ప్రగతికి బాసటగా నిలుస్తుందని అన్నారు. జరగబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో తనను గెలిపిస్తే ములుగు జిల్లాను అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్, మండల ఇంచార్జ్ తుమ్మ మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం, జిల్లా కోఆప్షన్ నంబర్ వాలియబీ, జిల్లా రైతు బంధు సభ్యులు పచ్చ శేషగిరిరావు, వాలీబాబా, మాజీ జడ్పీటీసీ సిద్ధంశెట్టి వైకుంఠం, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి, నాగారమేష్, మండల నాయకులు, శ్యాంబాబు, కొమరం రాంమూర్తి, చిట్టిమల్ల సమ్మయ్య, కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ తోనే సకల సంక్షేమం

- **ఇంటింటా బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం**

నవతెలంగాణ-మల్హర్‌రావు



బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సకల సంక్షేమం జరుగుతుందని బీఆర్ఎస్ మండలనాయకులు అన్నారు. శుక్రవారం మండలంలో కొ య్యూర్, మల్లారం, చిన్నతుండ్ల, తాడిచెర్ల గ్రామాల్లో బీఆర్ఎస్ ఎన్ని కల మేనిఫెస్టోపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మంథని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేయడం పుట్ట మధూకర్ తోనే సాధ్యమవుతాయన్నారు. విపత్కర పరిస్థితుల్లో ఎవరూ చేయలేని సాహసం చేశారని, కరోనాతో చనిపోయిన వారికి దగ్గరుండి అంత్యక్రియలు చేసిన చరిత్ర పుట్టదన్నారు. మంథని గడ్డపై గులాబీ జెండా ఎగిరేలా ప్రతి ఒక్కరు ఆలోచన చేసి కారు గుర్తుకు ఓటు వేయాలంటూ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు, నాయకులు తాజొద్దీన్, చేప్యాల రామారావు, యూత్ అధ్యక్షుడు జాగిరి హరీష్,సర్పంచ్ పులిగంటి మమత నర్సయ్య, గంటి రమేష్, బూడిద సదానందం, మల్లేష్, మండల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం బీజేపీతోనే సాధ్యం

- **బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కీర్తిరెడ్డి**

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



బీసీ సామాజిక న్యాయం బీజేపీతోనే సాధ్యమని భూపాలపల్లి నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆమె మొదటి నామినేషన్ వేసిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కీర్తి రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడంతోనే బీసీని ముఖ్యమంత్రి చేయడం జరుగుతుందని అన్నారు. అధికారంలోకి వస్తేనే బీసీలకు అగ్రస్థానం ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారు ధర్నాలు నిరసనలు తెలియజేయాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ ప్రాజెక్టు కుంగడం ముఖ్యమంత్రి అవినీతి బాగోతం బయటపడ్డదని అన్నారు. అధికారంలోకి రాగానే సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి మోడీ ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో స్కాములు తప్ప స్కీములు లేవని అన్నారు. బిజెపి అధికారంలోకి రావడంతోనే ధరణిలో మార్పులు చేర్పులు చేసి రైతు సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామని తెలిపారు. మీ ఇంటి ఆడబిడ్డగా తనను ఆదరించి అధిక మెజారిటీతో గెలిపించాలని, భూపాలపల్లికి రైల్వే లైన్ తెప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కన్నం యుగంధర్, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు వెన్నంపల్లి పాపయ్య రాష్ట్ర నాయకులు చదువు రామచంద్రారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జిల్లా నాయకులు ఎరుకల గణపతి, రేగొండ సర్పంచ్, ఏడు నూతల నిశీదర్ రెడ్డి, బట్టు రవి, దొంగల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మోహన్ రెడ్డి, సత్యవతి, విష్ణు, దేశెట్టి గోపాల్, గొర్రె శివకుమార్,మోర్గల రాజేందర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బండారి రవీందర్ స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారంలో జోరు పెంచిన కారు

నవతెలంగాణ-గోవిందరావుపేట

బడే నాగజ్యోతి నాయకత్వానికి జై కొడుతూ మండలంలోని పస్రా గ్రామపంచా యతీ పరిధిలో శుక్రవారం నాయకులు ప్రచార జోరు పెంచారు. గ్రామ కమిటీ అధ్య క్షుడు తాటికొండ శ్రీనివాస చారి ఆధ్వర్యంలో స్థానిక ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి రాజీవ్ కాలనీలో ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. ప్రస్తుత మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ గ్రామంలో పథకాల వల్ల లబ్ధి పొందిన వారిని చూపిస్తూ అభివృద్ధిని వివరించారు. ఎంపిటిసిలు వెలిశాల స్వరూప లావుడియా రామచందర్ నాయక్, సింగల్ విండో డైరెక్టర్ శ్యామల జ్యోతి సమ్మిరెడ్డి కోమటిరెడ్డి సమ్మిరెడ్డి ఉపతల కోటి వర్ధన్, చందర్ రాజు ఎల్లావుల శేఖర్ ముప్పనేని ఏసుగు సమ్మిరెడ్డి సూడి ఇంద్రారెడ్డి సుడి సతీష్ రెడ్డి, గుడ్డంల ఉపేందర్, ఊటుకూరు వెంకట రామయ్య, సుంచు యాకోబు పసుల భద్రయ్య పసుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలే గండ్రను గెలిపిస్తాయి

- **జెడ్పీటీసీ గొర్రె సాగర్**

నవతెలంగాణ-చిట్యాల

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే భూపాలపల్లి నియోజకవర్గ అభ్యర్థి రమణారెడ్డిని గెలిపిస్తాయని జెడ్పిటిసి సాగర్ అన్నారు. శుక్రవారం మండలంలోని నైన్‌పాక గ్రామ శ్రీ భాక్తాంజనేయ స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గడపకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బీఆర్ఎస్‌ను మెజారిటీతో గెలిపించే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణా రెడ్డి- గెలుపు కోసం గ్రామ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటా ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటింటికి తిరుగుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన మనిఫెస్టోను వివరించారు. గండ్ర వెంకట రమణారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తొట్ల లక్ష్మి ఐలయ్య, ఎంపిటిసి కట్టెకోళ్ల రమేష్ నైన్‌పాక ప్రచార కమిటీ ఇన్‌చార్జి చల్లగరిగె మార్క నగేష్, కొల్లూరి అశోక్ గ్రామ శాఖ అధ్యక్షులు కట్టెకోళ్ల రాజు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నాల రమేష్ వార్డు సభ్యులు మర్రి అశోక్, ఎండీ సందాన్ మాజీ కో ఆప్షన్ ఎండీ రజ్జాబెల్లి, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు రత్న తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మహాముత్తారం

మండలం లోని యమన్‌పల్లి గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపలి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఎమ్మెల్యేగా అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పుట్ట మధు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవా కార్యక్రమాల గురించి, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్, మండల శాఖ అధ్యక్షులు కల్వచర్ల రాజు, స్థానిక సర్పంచ్ రత్నం బక్కయ్య, గ్రామశాఖ అధ్యక్షులు అట్టెం చంద్రయ్య, యూత్ అధ్యక్షులు, దుర్గం రాజబాబు, కాసర్ల నితీష్, దుర్గం నగేష్, గ్రామ మహిళా అధ్యక్షురాలు జనగాం సారక్క, వార్డు సభ్యులు పంగ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం | నవంబర్ 4, 2023 | www.navatelangana.com

సీసీఎక్స్ సేవలు మరువలేనివి

- విశ్రాంత డిడిఏ ఉపేందర్ రెడ్డి



నవతెలంగాణ-మంగపేట

వ్యవసాయ రంగంలో సీసీఎక్స్ సేవలు మరువలేనివని విశ్రాంత డిడిఏ ఉపేందర్ రెడ్డి అన్నారు శుక్రవారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో సిసిఎక్స్ ములుగు జిల్లా కోఆర్డినేటర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అధ్యక్షతన ఫార్మర్స్ స్టేక్ హెూల్డర్స్ సమావేశం జరిగింది. ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పర్యావరణానికి ముప్పు లేకుండా మిథైన్ ఉత్పత్తిని తగ్గించేందుకు కోర్ కార్బన్ ఎక్స్ సంస్థ ఏ డబ్లూ డి పథకాన్ని అమలు చేస్తుందన్నారు. సిసిఎక్స్ ఏడబ్ల్యుడి పథకంలో భాగస్వామ్యాన్ని పంచుకున్న రైతులందరికీ ఎకరాకు ఏటా రూ.800చొప్పున ప్రోత్సాహక నగదు మంజూరు చేస్తామని తెలిపారు. ఆధునిక సాగు కోసం సీసీఎక్స్ కృషి చేస్తుందన్నారు. అనంతరం ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో తడి పొడి పద్ధతిలో సాగు చేస్తున్నవరి పంట క్షేత్రాన్ని పరిశీలించారు. ములుగు జిల్లా సీసీఎక్స్ కోఆర్డినేటర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి, పోతన ఎడ్యు కేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ గడ్డం వెంకట్ రెడ్డి హనుమకొండ జిల్లా మేనేజర్ బియ్యాల ప్రశాంత్ రావు, వరంగల్ జిల్లా మేనేజర్ గడిపల్లి దేవేందర్ టీ కొత్తగూడెం రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పాడి దామోదర్ రెడ్డి, సీసీ పసుపులేటి కార్తీక్, ఫీల్డ్ కోఆర్డినేటర్లు మందడపు సాంబశివరావు, సంకాపురం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



పకడ్బందీగా నమోదు చేయాలి

- భూపాలపల్లి ఎన్నికల వ్యయ పరిశీలకులు కౌశిక్ రాయ్

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల ఎన్నికల వివరాలను పకడ్బందీగా నిబంధన మేరకు నమోదు చేయాలని భూపాల పల్లి ఎన్నికల పరిశీలకులు కౌశిక్ రాయ్ అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రాతో కలిసి భూపాలపల్లి నియోజకవర్గ ఎన్నికల వ్యయ వివరాల నమోదు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. భూపాల పల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన చర్యలు, అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ఏర్పాటుచేసిన బృందాలు వాటి పనితీరు తదితర అంశాలను జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. అనంతరం కౌశిక్ రాయ్ మాట్లాడుతూ... ఎన్నికల ఖర్చులు నమోదు కోసం ఏర్పాటుచేసిన ఫ్లయింగ్ స్క్వేడ్ బృందాలు స్టాటిక్ సర్వేలన్సు బృందాలు, వీడియో సర్వేలెన్సు బృందాలు, వీడియో వ్యూయింగ్ బృందాలు పకడ్బందిగా విధులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల సమయంలో నగదు బంగారం, వస్తువుల పంపిణీ జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయి నుంచి వచ్చే ఫిర్యాదులు సమాచారం తీసుకుంటూ పకడ్బందీగా విధులు నిర్వహించాలని అన్నారు. అనుమానాస్పద బ్యాంక్ లావా దేవీలు,10 లక్షల కంటే మించి నగదు జమ, ఉపసంహరణ, ఆన్లైన్ ద్వారా మల్టిపుల్ లావా దేవీ లపై పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఎంసిఎంసి కమిటీ ద్వారా రోజువారి దిన పత్రికల్లో, లోకల్ ఛానెల్ లో వచ్చే పేడ్ న్యూస్ పై దృష్టి సారించాలన్నారు. సోషల్ మీడియాపై పటిష్టంగా ఉంచాలన్నారు. రాజకీయ సభ్యులు సమావేశాలు నిర్వహించే సమయంలో వాటిని నిశితంగా రికార్డ్ చేయాలని, అక్కడ వినియోగించే ప్రతి వస్తు రేట్ చార్ట్ ప్రకారం అభ్యర్థి ఎన్నికల ఖాతాలో నమోదు జరిగే విధంగా నిబంధనలో మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అర్.డి. ఓ. రమాదేవి, డిఎస్పీ రాములు, ఐటి అధికారులు, విఎస్‌టి, ఎస్ఎస్‌టి., ఎంసిసి, ఎంసిఎంసి, టీమ్‌ల అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి : ఎస్సై

నవతెలంగాణ -మహాముత్తారం

ఎన్నికలు తమ గ్రామాల పోలింగ్ భూత్‌లలో సజావుగా జరిగే విధంగా చూడాలని ఎస్సై దాసరి సుధాకర్ కోరారు. శుక్రవారం మహా ముత్తారం మండలంలోని పోలంపల్లి గ్రామంలో 58 సిఆర్పిఎఫ్ కంపెనీ ఆర్ఐ భాస్కర బృందాలతో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ప్రజలు ఎవరు మావోయిస్టులకు సహకరించకూడదని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎలక్షన్లో ఎలాంటి గొడవలకు తావు లేకుండా చూడాలని అన్నారు. నైపుణ్య తరగతులకు హాజరవ్వాలనుకునే వారి వివరాలు తెలియజేయాలన్నారు.



నేడు బంజారా ఆత్మీయ సమ్మేళనం

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవిందునాయక్

నవతెలంగాణ-గోవిందరావుపేట

నేడు మండల కేంద్రంలోని కాకతీయ కమ్మ ఫంక్షన్ హాలులో బంజారా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో బంజారా సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గోవింద్ నాయక్ హాజరై మాట్లాడారు. బంజారా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి బంజారాలు అధిక సంఖ్యలో తరలి రావాలని అన్నారు. ఈ కార్యక్రమానికి స్త్రీ శిశు గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాద్ పార్లమెంటు సభ్యురాలు కవిత హాజరవుతున్నారని అన్నారు. ఈ సమ్మేళనానికి భారీ సంఖ్యలో బంజారా లందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు బంజారా నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు.

అభ్యర్థుల ఎన్నికల వ్యయ ఖర్చులు నమోదు చేయాలి

- ఎన్నికల వ్యయ పరిశీలకులు వాగీష్ కుమార్‌సింగ్
- ఓటర్ల ప్రలోభాల అంశాలపై పటిష్ట నిఘా
- జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారిణి త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా శాసనసభ నియోజకవర్గ ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసిన నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల వ్యయ పరిశీలన బందాలు ఖచ్చితంగా నమోదు చేయాలని భారత ఎన్నికల కమిషన్ నియమించిన వ్యయ పరిశీలకులు వాగీష్ కుమార్ సింగ్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి అంకిత్‌తో కలిసి జిల్లా ఎన్నికల పర్యవేక్షణ నోడల్ అధికారులు, నియోజకవర్గ సహాయ వ్యయ పర్యవేక్షకులు, అకౌంటింగ్ టీంల సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ నిబంధనల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయలెన్స్ టీం, వీడియో సర్వేయలెన్స్ టీం, వీడియో పరిశీలన టీం, అకౌంటింగ్ టీమ్ సభ్యులు జిల్లాలో సమర్ధవంతంగా బాధ్యతలను నిర్వర్తించేలా చూడాలని ఆదేశించారు. ములుగు శాసన సభ నియోజకవర్గంలో జరగనున్న ఎన్నికలలో పోటీ చేయు రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఆమోద, ఆమోద యోగ్యం కాని ఖర్చుల వివరాల నమోదు ప్రక్రియ చేపట్టాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ద్వారా నిర్వహించు ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్ షోల వివరాలను సమర్పించాలని అన్నారు. పోటీ చేయు అభ్యర్థులు తమ ప్రచార వ్యయ ఖర్చుల వ్యయ అకౌంట్ లు, రిజిష్టర్ లు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. అనుమతి తీసుకున్న వాహనాల కంటే ఎక్కువ ఉపయోగించిన ఖర్చులు నమోదు చేసి అనుమతి రద్దు చేయాలని అన్నారు. ఒకరు అనుమతి తీసుకున్న వాహనం వేరే అభ్యర్థి ఉపయోగించ రాదని, ఆ అభ్యర్థి వ్యయం లో ఖర్చు నమోదు చేసి అనుమతులు రద్దు చేయాలని అన్నారు. ఓటర్లను ప్రలోభ పరిచేలా డబ్బు, మద్యం తదిర పంపిణీ పై తనిఖీ లు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. అనుమానాస్పద బ్యాంక్ లావా దేవీలు,10 లక్షల కంటే మించి నగదు జమ, ఉపసంహరణ, ఆన్లైన్ ద్వారా మల్టిపుల్ లావా దేవీలపై పర్యవేక్షణ చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ కంట్రోల్ రూమ్‌ను సందర్శించి ఫిర్యాదుల కేంద్రం, సి విజిల్, కంట్రోల్ రూం, 1950, పరిశీలించి పలు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్లు డీ వేణు గోపాల్, డీఎస్ వెంకన్న, జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి సర్దార్ సింగ్, ఎక్సైజ్ అధికారులు లింగాచారి, సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనస్వాగతం

కాగా నామినేషన్ల ప్రక్రియను పరిశీలించేందుకు జిల్లా పర్యటనకు విచ్చేసిన ఎన్నికల వ్యయ పరిశీలకులు వాగీష్ కుమార్ సింగ్‌కు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఘన స్వాగతం పలికారు. ములుగు జిల్లా మ్యాప్ లో ములుగు నియోజకవర్గం, మండలాలు, పోలింగ్ కేంద్రాలు, తదితర వివరాలను ఎన్నికల వ్యయ పరిశీలకులకు వివరించారు. జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ములుగు రిటర్నింగ్ ఆఫీసర్ అంకిత్ పాల్గొన్నారు.

పట్టణ సమగ్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ అమలు

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గండ్ర



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లిని అభివృద్ధి చేసి మళ్లి మీ ముందుకు వచ్చానని మరోసారి ఆదరించి గెలిపిస్తే భూపాలపల్లికి మైనింగ్ కళాశాల, పట్టణ సమగ్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ అమలు చేసి అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి హమీ ఇచ్చారు. శుక్రవారం భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో భూపాలపల్లి ఎన్నికల ఇంచార్జీ మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్ధుతో కలిసి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సెగ్గెంపల్లిలో ఏర్పాటు చేసి కార్నర్ సభలో రమణారెడ్డి మాట్లాడారు. ఒక్కసారి ఓటు వేస్తే పట్టణం ఎంత అభివృద్ధి చెందిందో గమనించాలని అన్నారు. నాడు భూపాలపల్లి చిన్న కుగ్రామంగా ఉండేదని, నియోజకవర్గంగా అట్లాగే జిల్లా కేంద్రంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. మీరు అడగకున్న భూపాలపల్లిలో సెంట్రల్ లైటింగ్, డబుల్ రోడ్డు వేసి ప్రజా సౌకర్యాన్ని మెరుగుపరచడం జరిగిందన్నారు. మళ్లీ అవకాశం ఇచ్చి ఆదరించి గెలిపిస్తే సెగ్గం పల్లి చెరువును మినీ ట్యాంక్ బండ్గా మారుస్తానని అన్నారు. ప్రతిపక్ష నాయకులు నన్ను తిట్టడం మే పనిగా పెట్టుకున్నారని వారు పోటి చేసి ఏమి చేస్తారో చెప్పాలని అన్నారు. ఎమ్మెల్యేగా నేను సామాజిక కార్యక్రమంలో జిఎంఆర్ ట్రస్ట్ ద్వారా నియోజకవర్గంలోని నిరుపేదలకు సేవచేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రజల వద్ద గాని నాయకుల వద్ద కాని ఏమి ఆశించలేదని, సేవే లక్ష్యంగా అభివృద్ధి ద్యేయంగా పనిచేస్తున్నానని ఆదరించి ఓటు వేయాలని అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, గ్రంథాల సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్, భూపాలపల్లి టౌన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్ కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంథనిలో 7న ప్రజా ఆశీర్వాద సభ : పుట్ట మధూకర్



నవతెలంగాణ-మల్హర్‌రావు

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 7న మంథనిలో నిర్వహించే బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం మంథనిలో నిర్వహించే సీఎం ప్రజా ఆశీర్వాద సభ స్థలాన్ని, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము మా కుటుంబం, బీఆర్ఎస్ పార్టీ అనే నినాదంతో నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు సీఎం సభకు తరలిరావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేవలం ఓట్ల కోసం మాత్రమే ప్రజల వద్దకు వస్తారని, ప్రజల శ్రేయస్సు కోసం ఏనాడు ఆలోచన చేయలేదనే సందేశాన్ని చాటిచెప్పాలన్నారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతూ ఆశీర్వదించాలని కోరారు. మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో వలసల పరంపర

మండలంలో బీఆర్ఎస్‌లోకి వలసల పరంపర కొనసాగుతున్నది. శుక్రవారం మండలంలోని మల్లారం, చిన్న తూండ్ల, పెద్దతూండ్ల గ్రామాల నుంచి దాదాపు వందమంది బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఓరుగంటి మొగిలి, బీజేపీ సీనియర్ నాయకుడు ఆవిర్నేని అచిత్‌రావు, గంప రాజయ్య, పెద్దతూండ్ల యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతోపాటు నియోజకవర్గంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ చేస్తున్న సేవలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాఘవ రెడ్డి, రైతు సమితి అధ్యక్షులు గొనె శ్రీనివాసరావు, యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్, సర్పంచ్ పులిగంటి మమత నర్సయ్య, నాయకులు చెప్యాల రామారావు,దిలిప్ రావు, పులిగంటి రాములు పాల్గొన్నారు.



కాంగ్రెస్ గాలి.. రుద్రారంలో కారు ఖాళీ ?

- ఆహ్వానించిన ఎమ్మెల్యే దుద్దిళ్ల

నవతెలంగాణ-మల్హార్‌రావు

కాంగ్రెస్ గాలి తట్టుకోలేక రుద్రారం గ్రామంలో కారు ఖాళీవుతున్న పరిస్థితి నెలకొంది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు జరిగాయి. దాదాపు గ్రామంలో ఉన్న బీఆర్ఎస్‌తోపాటు పలువురు 100మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిపేస్టో చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు శుక్రవారం పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో మాజీ ఎంపీటీసీ సబవత్ రాజేందర్,ముగ్గురు మాజీ వార్డు సభ్యులు కొమ్మెర స్వామి, సభావత్ కిషన్ నాయక్, రామ్ నాయక్,బిఆర్ఎస్ నాయకులు, కర్నే రాములు, గట్టయ్య, సంపత్,కుమారస్వామి, లస్మయ్య గొర్రె సంపత్, గాలి స్వామి, ఒడ్నల నరేష్,గట్టు సమయ్య, బీఆర్ఎస్ యూత్ నాయకులు గట్టు సతీష్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ సంగ్గెం రమేష్, మహేష్, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా పట్టివేత

నవతెలంగాణ-రేగొండ

అక్రమంగా తయారు చేస్తున్న గుడుంబాను పట్టుకున్నట్లు రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం గోరుకొత్తపల్లి మండలంలోని నిజాంపల్లి గ్రామానికి చెందిన అంకం రమేష్ గుడుంబా తయారు చేస్తున్నాడన్న సమాచారం మేరకు దాడులు చేయగా 22 లీటర్ల గుడుంబాతో పాటు 840 లీటర్ల బెల్లం పానుకొని ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బీజేపీకి చాడ రఘునాథరెడ్డి రాజీనామా....

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

బీజేపీకి సీనియర్ నాయకుడు చాడ రఘునాథరెడ్డి రాజీనామా చేసినట్లు తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, వరంగల్ పార్లమెంటు కో-కన్వీనర్ గా కొనసాగుతున్న తాను కొన్ని కారణాలవల్ల రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. రాజీనామా పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు కన్నం యుగదీశ్వర్‌కు అందించి రాష్ట్ర అధ్యక్షుడికి పంపాలని కోరినట్లు తెలిపారు. ఇన్నేళ్లుగా తనకు సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి జిల్లా, మండల స్థాయి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



డయాలసిస్ సేవలు ప్రారంభం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం నుంచి డయాలసిస్ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ వెల్లడించారు. ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన ఐదు పడకల ఈకేంద్రాన్ని ప్రారంభించి నెల రోజులు కావస్తున్నా అనివార్య కారణాలవల్ల జాప్యం జరిగినట్లు తెలుస్తోంది. ఇప్పటికీ సేవలు ప్రారంభమవడంతో రోగులకు ఊరట లభించింది. వైద్యారోగ్య శాఖ పర్యవేక్షణలో ద్యాన్ చంద్ డయాలసిస్ సెంటర్ ఆధ్వర్యంలో రోగులకు ఉచిత సేవలు అందించనున్నట్లు, వైద్యుల సూచనల మేరకు రోగులకు నిర్దేశిత రోజులపాటు సేవలు అందుతాయని వివరించారు. అయితే ఈకేంద్రంలో ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. డయాలసిస్ కేంద్రం అందుబాటులోకి రావడంతో కిడ్నీ బాధితులకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన దూర, ఆర్థిక భారం తప్పనుంది. పైగా సమయానుకూలంగా సేవలను పొందుతూ ఆరోగ్యాన్ని కాపాడుకునే వెసులుబాటు లభించింది.

నేషనల్ హైవే రోడ్డును పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

నేషనల్ హైవే రోడ్డు పొడవునా గుంతలు ఏర్పడి రహదారి చిద్రంగా మారినప్పటికీ ఎన్‌హెచ్ అధికారులు పట్టించుకోకుండా నిద్రపోతున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దావూద్ తెలిపారు. శుక్రవారం దావూద్ విలేకరులతో మాట్లాడారు. ఏటూరు నాగారం మండలంలోని చిన్నబోయినపల్లి ప్రాంతం నుండి ముళ్లకట్ట బ్రిడ్జి వరకు దారి పొడవున ఇసుకరారీలతో రహదారి పూర్తిగా ధ్వంసం అయిందన్నారు. ప్రైవేట్ వాహనాలు, ద్విచక్ర వాహనదారులు వెళ్లాలంటే ప్రాణాన్ని అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారని తెలిపారు. ఇక రాత్రి వేళల్లో ప్రయాణించాలంటే వారికి చావే దిక్కు అన్నట్లుగా రోడ్డు పరిస్థితి ఉందన్నారు. అధికారులు మామూళ్లకు అలవాటుపడడం వల్లనే పట్టించుకోవడం లేదన్నారు. రహదారికి కొన్నిచోట్ల సొరంగాలు ఏర్పడినప్పటికీ అధికారులకు కనువిప్పు కలగకపోవడం సిగ్గుచేటన్నారు. రహదారిని కాంట్రాక్టర్ పూర్తి నాశిరకంగా నిర్మించినందువల్లనే రహదారి ఈవిధంగా ధ్వంసం అయిందని తెలిపారు. అధికారులు ఇప్పటికైనా పట్టించుకోకపోతే పార్టీ ఆధ్వర్యంలో రహదారిని దిగ్బంధిస్తామని హెచ్చరించారు.



ఆరుగ్యారెంటీలపై గడపగడపకు ప్రచారం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలం(తెనుగువాడ, గొల్లవాడ) 178 బూత్ అధ్యక్షులు ముస్తాక్ బేగ్, వార్డ్ మెంబర్ సాలేహా బేగం అధ్వర్యంలో 6 గ్యారంటీల గురించి వివరిస్తూ గడపగడపకు తిరుగుతూ..మహాదేవపూర్ మండల కేంద్రంలోని తెనుగువాడ, గొల్లవాడలలో ప్రజలకు తెలంగాణ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల గురించి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు. మండల మైనార్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. తెనుగువాడ, గొల్లవాడలలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వంద రోజుల్లో గ్యారెంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందని వివరించారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకుల వాగ్వివాదం

నవతెలంగాణ-గణపురం



భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు సొంత గ్రామం బుద్ధారం లో శుక్రవారం రాత్రి బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య గొడవ జరిగింది. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరామరెడ్డి ని గెలిపించాలని ఆ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటిపల్లి సంపత్ రావు ఆధ్వర్యంలో రాత్రి ప్రచారం చేస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల మధ్య గొడవకు దారి తీసింది. ఒకరిపై ఒకరు తిట్ల పురాణం కొనసాగించారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గ్రామానికి ఏమి చేశాడని నిల దీయగా ఎమ్మెల్యే రమణారెడ్డి అభివృద్ధి చేస్తానంటే ఇక్కడి ప్రజాప్రతినిధులు అడ్డుకున్నారని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గొడవకు దిగారు. గ్రామంలో సిసి రోడ్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానంటే సర్పంచ్ తీర్మానం ఇవ్వడం లేదని ఈ గ్రామానికి ఏమి కావాలో చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు వాగ్వివాదానికి దిగారు. దీంతో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది.



బీసీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలి : బహుజన సేన

నవతెలంగాణ-మల్హర్‌రావు

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పోటీచేసిన బీసీ అభ్యర్థులను గెలిపించాలని బహుజన సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసుయాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా బిసి అభ్యర్థులను గెలిపించాలని ఇందులో భాగంగానే మంథని శాసన సభ నియోజక వర్గం నుండి శాసన సభ అభ్యర్థిగా నిలబడిన బీసీ అభ్యర్థి పుట్ట మధుకర్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజలను కోరారు. మేమెంతో మా వాట అంత అన్ని రంగాలలో దక్కాలని రాష్ట్ర వ్యాప్తంగా బీసీ అభ్యర్థులకు బహుజన సేన మద్దతు ఇస్తుందన్నారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి విజయగిరి సమ్మయ్య, సమ్మయ్య ముదిరాజ్, రవియాదవ్, ప్రసాద్‌గౌడ్ ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాల నుంచి అయుబ్ ఖాన్, శేఖర్, లక్ష్మయ్య, వినయ్, సమ్మ రాజు, వెంకట్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఆదిత్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. ఓటరు మార్పు పై సర్వే

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవపూర్ మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం ఆదిత్య ఫౌండేషన్(హైదరాబాద్) ఆధ్వర్యంలో ఓటరు మార్పుపై ఇంటింటి సర్వే నిర్వహించారు. గ్రామాలలో అభివృద్ధి చేసే వారికే ఓట్లు వేయాలని సూచించారు. పార్టీలకతీతంగా మంచి నాయకున్ని ఎన్నుకోవాలని ఓటర్లను కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మహాముత్తారం



మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామంలో నేతకాని కాలనీకి చెందిన ఆకుదారి బక్క సమ్మయ్య ఇటీవలే మరణించారు. వారి కుటుంబాన్ని సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ప్రతి ఇంటింటికి వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ పుట్ట మధుకర్ వారికీ అండగా నిలిచి గెలిపించడంలో కీలకపాత్ర పోషించాలన్నారు. అగ్రవర్గాల నాయకుడు 40 ఏళ్ల నుంచి పాలించిన కూడా మన బ్రతుకులు ఇంకా మారలేదని బీసీ బిడ్డకు అండగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేసి మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధు ని గెలిపించాలన్నారు.

మందుకు డబ్బులు ఇచ్చుకో.. పార్టీ కండువా కప్పుకో..

గంట గంటకు పార్టీ కండువాలు మారుస్తున్న ఓటర్లు
అయోమయంలో వివిధ పార్టీల నాయకులు

నవతెలంగాణ-గణపురం



ఎన్నికలు వచ్చాయంటే ఓటర్లకు పండుగే పండుగ ఒక్కరాత్రి 90 ఎంఎల్ మందు పోయకుంటే కండువాలు మార్చే పరిస్థితి ఏర్పడింది. ఎన్నికలు వచ్చిన పరిస్థితిని ఆసరా చేసుకున్న కొందరు ఓటర్లు మందుకు డబ్బులు ఇవ్వమని గంట గంటకు పార్టీ కండువాలు కప్పుకొని రాజకీయ పార్టీ నాయకులను అయోమయానికి గురి చేస్తున్న సంఘటన గణపురం మండలంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు హోరాహోరీగా ప్రచారం చేస్తున్నాయి. ఈ ప్రచారంలో మా పార్టీలో చేరాలంటూ ఒక్కొక్క పార్టీ నాయకులు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. దానిని వాట్సప్ గ్రూపులలో షేర్ చేయగానే మరొక పార్టీ నాయకులు ఆయన వద్దకు వచ్చి నీవు ఆ పార్టీ కండువా ఎందుకు కప్పుకున్నావ్ ? మా పార్టీలో చేరమంటూ వాళ్ళ కండవా కప్పుతున్నారు. ఆపార్టీ నాయకులు కూడా వాట్సప్ గ్రూపులలో పెట్టడంతో మరో పార్టీ నాయకులు వెళ్లి మీ కుటుంబంలో ఆపతి వస్తే మేము వస్తున్నాం. పంచాయతీలు ఉంటే మేము చేస్తున్నాం. పోలీస్ స్టేషన్ కేసులుటే మేము పరిష్కరిస్తున్నాం. నీవు మా పార్టీలో చేరమంటూ వాళ్ళ కండువా కప్పుతున్నారు. దీంతో ఓటర్లు అయోమయానికి గురవుతున్నారు. మూడు పార్టీల నాయకులు కండువాలు కప్పి వాట్సాప్ గ్రూపుల్లో పెట్టడంతో పార్టీ కండువా కప్పుకున్న ప్రజలు అసలు ఏ పార్టీలో ఉన్నారో ఎవరికి తెలియని పరిస్థితి ఏర్పడింది. గణపురం మండల కేంద్రంలో ఒక వ్యక్తికి బీజేపీ నాయకులు ముందుగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గంటలోనే కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళ్లి కండువా కప్పారు. ఆ గంటలోనే బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెళ్లి కండువా కప్పి వాట్సాప్ గ్రూపులో పెట్టారు. ఇలా మూడు పార్టీల నాయకులు వాట్సాప్ గ్రూపులలో పెట్టడంతో అది గ్రూపుల్లో చెక్కర్లు కొట్టింది. అసలు ఆ కండువా కప్పుకున్న వ్యక్తులు ఏ పార్టీకి ఓటు వేస్తారో తెలియని అయోమయో పరిస్థితిలో ఉన్నారు. గణపురం మండలం అంతా ఇలాగే కొనసాగుతుంది. చివరకు ఆ వ్యక్తులు ఎవరికి ఓటు వేస్తారో తెలియక వివిధ రాజకీయ పార్టీల నాయకులు అయోమయానికి గురవుతున్నారు. ఏది ఏమైనా ఓటర్లు రాజకీయ పార్టీ నాయకులను అయోమయానికి గురి చేస్తున్నారు.

రూ.లక్ష కోట్లు బూడిదలో కలిసినట్లే.. లక్షల ప్రాణాలకు ముప్పు ఉన్నట్లే..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలను కేంద్ర నిపుణుల బృందం నివేదిక ఎండగట్టింది. కాళేశ్వరం మేడిగడ్డ బ్యారేజీ కుంగడంపై కేంద్ర నిపుణుల బృందం నివేదిక బయటకొచ్చింది. బ్యారేజీ కుంగడానికి నిపుణుల కమిటీ చెప్పిన కారణాలు ప్లానింగ్ వైఫల్యం, డిజైన్ వైఫల్యం, నిర్మాణ వైఫల్యం, నిర్వహణ వైఫల్యం, అన్నీ వైఫల్యాలే అని తెలిసింది. బ్లాక్ నంబర్ 7 సమస్య రిపేయిర్ చేయడానికి వీలుగా లేదని, మొత్తం బ్లాక్ ని పునాదుల నుండి తొలగించి పునర్నిర్మించాలని పేర్కొంది. నిర్మాణ సారూప్యతలను పరిగణలోకి తీసుకుంటే మేడిగడ్డ బ్యారేజీలోని ఇతర బ్లాక్‌లు కూడా ఇదే రీతిలో వైఫల్యం చెందే పరిస్తితి ఉందని తెలిపింది. ఒకవేళ ఇదే జరిగితే మొత్తం బ్యారేజీని పునర్నిర్మించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ ఎగువన నిర్మించిన అన్నారం, మరియు సుందిళ్ళ బ్యారేజీలు కూడా ఇదే విధమైన డిజైన్ నిర్మాణ పద్దతులు కలిగి ఉన్నాయి. ఇవికూడా ఇలాంటి సమస్యలను ఎదుర్కొనే పరిస్థితులు ఉన్నాయి. అన్నారం బ్యారేజీ దిగువన బాయిలింగ్ సమస్య సంకేతాలు ఇప్పటికే ఉన్నాయి. గత రెండు రోజులుగా ఇది గమనించారు. ఇలాంటి సంకేతాలు పైపింగ్ సమస్యలను గుర్తించడానికి ఈ రెండు బ్యారేజీలను వెంటనే మేడిగడ్డ బ్యారేజీతో పాటే యుద్ధ ప్రాతిపదికన తనిఖీలు నిర్వహించడం చాలా అవసరం అని పేర్కొంది. అంటే, సమస్య కేవలం మేడిగడ్డ బ్యారేజీదే కాదు.. మొత్తం కాళేశ్వరంలోని అన్నీ బ్యారేజీలది. అని కేంద్ర బృందం తేల్చింది. ఇక మల్లన్నసాగర్ లాంటి రిజర్వాయర్ల పరిస్థితి చెప్పనక్కర లేదు. మొత్తం లక్ష కోట్ల రూపాయలు బూడిదలో కలిసినట్లేనని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టుపై తక్షణం సమగ్ర విచారణ జరిపించాలి.ఆ ప్రాజెక్టుపై సమగ్ర అధ్యయనం, తనిఖీలు చేసి భవిష్యత్తులో ఘోర ప్రమాదాలు జరుగకుండా నివారణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఒక మంచి మనిషిని మంథని ఎమ్మెల్యే గా అసెంబ్లీకి పంపాలి



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోశుక్రవారం సర్పంచ్ శ్రీపతిబాపు సమన్వయంతో ఇంటింటి కేసిఆర్ మ్యానిఫెస్టోపై, బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు ను గెలిపించాలని కోరుతూ జోరుగా ప్రచారం సాగుతోంది. మీరిచ్చిన అవకాశంతో గ్రామాన్ని అభివృద్ధి చేశామని, ఆశీర్వదించి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృధి చేసుకు ందామని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. ఒక మంచి మనిషిని మీ ఓటు తో అసెంబ్లీకి పంపించాల్సి సమయం వచ్చిందని అన్నారు. మరో సారి పుట్ట మధన్న ను గెలిపించుకోవాలన్నారు. మధన్న లాంటి నాయకుడు మన ఎమ్మెల్యే అయితే అందుబాటులో ఉంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు అలీం ఖాన్, మహిళా విభాగం నియోజకవర్గ ఇంచార్జీ కేదారి గీత, కాళేశ్వరం దేవస్థాన డైరెక్టర్ కుంభం పద్మ తో పాటు సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, యువత, నాయకులు

మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో శుక్రవారం బిజెపి పార్టీకి చెందిన 50మంది యువత, సీనియర్ నాయకులు బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా పుట్ట మధు పార్టీ కండువా కప్పి స్వాగతించారు. పార్టీలకు అతీతంగా నన్ను ఆదరిస్తు నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రార్టీలో చేరిన వారిలో కారెంగుల రామకృష్ణ, పోతుల వంశీ కృష్ణ, అట్టెం రాజేందర్, ఊదరి సురేష్, నీలారపు మహేందర్(బాహుబలి)' రాం శెట్టి రాకేష్, కాల్వపల్లి రవీందర్, శ్యామల ప్రణీత్,"ఎద్దింటి మధూకర్, శ్రీశైలం, లక్ష్మి నారాయణ, లింగాల నిరంజన్, కడార్ల రాజేష్ తదితరులు ఉన్నారు. సీనియర్ మండల నాయకులు పెండ్యాల మనోహర్,సంతోషం రాజిరెడ్డి,మండల యూత్ అధ్యక్షులు అలీం ఖాన్, ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ ఇబ్రహీం, నాయకులు కదారి రమేష్, తుంగల రమేష్‌లు పాల్గొన్నారు.





బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతోంది. మంథని నియోజకవర్గానికి చెందిన ఆయా మండలాల్లోని కాంగ్రెస్ బీజేపీ శ్రేణులు ఆ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారు. ఇటీవలి కాలంలో మంథని, ముత్తారం, మల్హర్, కాటారం, మహదేవ పూర్, మహముత్తారం మండలాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తాజాగా మంథని పట్టణంలో రాజగృహలో మహదేవ పూర్ మండలం కాళేశ్వరం గ్రామానికీ చెందిన 100 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువకులు, మహిళలు బీఆర్ఎస్‌లో చేరారు. మద్దులపల్లి నుండి వందమంది బెగులూరు గ్రామం నుండి మంథని బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూ కర్ సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ చేస్తున్న సేవలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్ధి, ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌కు అండగా నిలిచి ఆయన గెలుపుకోసం తమవంతు సహకారం అందిస్తామని వారు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో మంథని గడ్డపై గులాబీజెండా ఎగురడం, మధన్నగెలుపు ఖాయమని తెలిపారు. మహాదేవ్‌పూర్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ తోనే అభివృద్ధి.. కేసీఆర్‌ను మించిన నాయకులు లేరు



పార్టీలో చేరిన 200 మంది వేలుబెల్లి గ్రామస్తులు

నవతెలంగాణ-ములుగు

రాష్ట్రంలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ను మించిన నాయకుడు లేరని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని వేలుపల్లి గ్రామస్తులు ముక్తకండంతో నినదించారు. ఆయన చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు వేలుబల్లి గ్రామస్తులు ప్రకటించారు. శుక్రవారం 20 కుటుంబాలకు చెందిన సుమారు 250 మంది బీఆర్ఎస్ లో చేరగా టీఎస్ రెడ్డి కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ లో చేరడం తమకెంతో సంతోషాన్ని కలిగిస్తుందని బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగ జ్యోతిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఈసందర్భంగా వారన్నారు. వేలుబెల్లి ఎంపిటిసి మోకాళ్ళ సంతోషరాణి - వెంకటేష్ నాయకత్వంలో రెడ్కో చైర్మన్ సతీశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ మోకాళ్ళ శ్రీనివాస్ తో పాటు 20 కుటుంబాలు, 200 మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ వైస్ చైర్మన్ వేలుబెల్లి ఇంచార్జి దేశిడి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, వేలుబెల్లి ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

మల్హర్ లో పెట్రోల్ కొరత..?

ఇబ్బందులు పడుతున్న వాహన యజమానులు

నవతెలంగాణ-మల్హర్ రావు



మండలంలో గత వారం రోజులుగా పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడి మండల వాహనదారులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలోని తాడిచెర్ల, కొయ్యూర్ గ్రామాల్లో ఉన్న పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ కటకట ఏర్పడి వారం దాటుతున్నా పెట్రోల్ బంకుల యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని మండల ద్విచక్ర, ఇతర వాహనదారులు వాపోతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో బ్లాక్ అమ్ముతున్న పెట్రోల్, డీజిల్ లీటర్ పై అదనంగా రూ.20 నుంచి రూ.30 వరకు తీసుకుంటున్నట్లుగా వాహన యజమానులు వాపోతున్నారు. అసలే పొలాల కోతలు ప్రారంభం కావడంతో వరికోత మిషన్, ట్రాక్టర్ల యజమానులు మంథని, భూపాలపల్లి పట్టణాల నుంచి డీజిల్ తెచ్చుకుంటున్న పరిస్థితి ఏర్పడింది.



బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

రామచంద్రపురంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న కుల సంఘాలు

నవతెలంగాణ -ములుగు

ములుగు మండలం రామచంద్రాపురం గ్రామంలో కాంగ్రెస్ నుంచి పెద్ద ఎత్తున కుల సంఘాల నేతలు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రెడ్ కో చైర్మన్ సతీష్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించడంతో కుల సంఘాల నేతలతో పాటు కాంగ్రెస్ సీనియర్ నేతలు ఇతర కార్యకర్తలు శుక్రవారం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. రామచంద్రపురం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సాదం రవి, యూత్ ఉపాధ్యక్షులు, సాధం అశోక్, మాజీ వార్డు మెంబర్ కట్రోజు రమేష్, రామచంద్రాపూర్ ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు కోమల్ల వీరారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూగులోతు కరణ్ సింగ్, భూక్య బద్య తదితరులు పార్టీలో చేరారు. ములుగు టౌన్ పార్టీ ఆఫీస్ కార్యాలయంలో టీఎస్ రెడ్ కో చైర్మన్ వై సతీష్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివద్ధి పనులకు ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు.

అసత్య ఆరోపణలు తప్పుడు వార్తల తో ఇబ్బందులు

కట్ల జనార్దన్‌రెడ్డి, లక్నవరం పంచాయతీ ఉపసర్పంచ్

నవతెలంగాణ-గోవిందరావుపేట



అసత్య ఆరోపణలు చేస్తూ తప్పుడు వార్తలు రాస్తూ వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగిస్తూ మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని లక్నవరం పంచాయతీ ఉపసర్పంచ్ కట్ల జనార్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పస్రాలో జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ తాను గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గాను దుంపలగూడెం గ్రామంలో రెడ్డి సంఘం కుల పెద్ద గాను సమాజంలో ఎంతో గౌరవంగా బ్రతుకుతున్నానని, ఈ మధ్యకాలంలో గ్రామంలో మేడ శ్రీనిధి మృతి విషయంలో ఆమె కుటుంబ సభ్యులు, పలువురు విలేకరులు అసత్య ఆరోపణలు తప్పుడు వార్తలు రాస్తూ వాస్తవాలను గ్రహించకుండా డబ్బులు డిమాండ్ చేస్తూ మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. శ్రీనిధి చనిపోయినప్పుడు కుల పెద్దగా నా వంతు బాధ్యతగా పాల్గొన్నానని తప్ప మరి ఏమీ లేదన్నారు. ఆర్ఎంపీ డాక్టర్ వైద్యం వికటించడం వల్ల శ్రీనిధి మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపగా గ్రామంలో రెడ్డి సంఘం మరో పెద్దమనిషి వద్ద ఆర్ఎంపీ డాక్టర్ ను పిలిచి మృతురాలి కుటుంబ సభ్యులు బంధువులతో మాట్లాడుకొని అమ్మాయి అత్త ఆస్తుల విషయంలో పంచాయతీ పెట్టగా ఇరువురికి అనుకూలంగా తీర్మానం కూడా చేయడం జరిగిందన్నారు. ఆరోజు అంత్యక్రియలు ముగిసిన తర్వాత కూడా స్పందించని మృతురాలి కుటుంబ సభ్యులు వారం రోజుల తర్వాత వార్త, మన దునియా, మన తెలంగాణ పత్రిక విలేకరులతో తప్పుడు వార్తలు రాయిస్తూ అసత్య ఆరోపణలు చేస్తూ ఫేస్ బుక్ లో పోస్ట్ చేస్తూ నన్ను అబాసుపాలు చేస్తున్నారన్నారు. పోస్టుమార్టం జరగకుండా ఆర్ఎంపీ డాక్టర్ ను కాపాడుతున్న అంటూ వార్తలు రాసిన పాత్రికేయులు నా వివరణ కోరకపోవడంలో ఆంతర్యం ఏంటని అన్నారు. అంతేకాక వార్త విలేఖరి కళ్లెం రవి, మన తెలంగాణ విలేఖరి తుక్కాని ఎల్లారెడ్డి, మన దునియా విలేఖరి నీపై వార్తలు రాయకుండా ఉండాలంటే డబ్బులు ఇవ్వాలంటూ పెద్ద మొత్తంలో డిమాండ్ చేస్తూ నన్ను మానసికంగా వేధిస్తున్నారన్నారు. మృతురాలి తాత ఎల్లారెడ్డి నాయనమ్మ ఆదిలక్ష్మి, బాబాయ్ మధులు నాపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం జరిగిందన్నారు. మృతురాలి బంధువులపై, సంబంధిత పత్రిక విలేకరులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడమే కాకుండా గౌరవ కోర్టు ద్వారా కూడా ప్రొసీడ్ అవుతున్నట్లు తెలిపారు.

విచారణలో రుజువైతే చర్యలు తప్పవు: ఎస్సై షేక్ మస్తాన్

కట్ల జనార్దన్ రెడ్డి పేర్కొన్న విధంగా సంబంధిత ఆధారాలతో పస్రా పోలీస్ స్టేషన్‌లో పిటిషన్లు స్వీకరించి కౌంటర్ ఫైల్ ఇవ్వడం జరిగింది. విచారణ ప్రారంభిస్తాం విచారణలో జనార్థన్ పేర్కొన్న విధంగా రుజువైతే నిందితులపై చర్యలు తప్పవన్నారు.

గిరిజన బంధు పేరుతో మోసం చేసిన కేసీఆర్...

ఇంటింటికి బిజెపి ప్రచారం

నవతెలంగాణ-రేగొండ

గిరిజన బంధు పేరుతో కెసిఆర్ ప్రజలను మోసం చేశారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య అన్నారు. శుక్రవారంరేగొండ మండలం రామన్నగూడెం తండాలో భూపాలపల్లి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి. ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ మండల అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి. ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార నిర్వహించరు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య , పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈసారి బిజెపి ప్రభుత్వ అధికారంలోకి వస్తుందని. కెసిఆర్ ఎస్టీలకు గిరిజన బంధు పెడతామని చెప్పి మోసం చేశారని కానీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ములుగు జిల్లాలో గిరిజన యూనివర్సిటీ మంజూరు చేసారు ఈసారి గిరిజనులు అందరూ భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలిపి చందుపట్ల కీర్తిరెడ్డి, ని అత్యధిక గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కాంతాల సర్వోత్తమ రెడ్డి మెతుకు పెళ్లి బుచ్చిరెడ్డి. బండారి రవి. మండల ప్రధాన కార్యదర్శులు సురుగురి రాజేందర్. రెడ్డి పెండెల రాజు. బాలతు రాజేందర్ నాయక్. గుగులోతు మోహన్. పెండెల సంపత్. బానోతు బాలు. బానోతు రమేష్. మూడు వినోద్. జి సూర్య ఎం బీమా పి విజేందర్. తిరుపతి. మహిళా మోర్చా అధ్యక్షురాలు వినోద. తదితరులు ఉన్నారు.

సునీల్ రెడ్డికి టికెట్ కేటాయిండంపై హర్షం

నవతెలంగాణ-మల్హర్ రావు

బిజెపి పార్టీ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రపట్ల సునీల్ రెడ్డి గెలుపు ఖాయమని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్ అన్నారు.శుక్రవారం బిజెపి మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా రాష్ట్ర నాయకులు చంద్రపట్ల సునీల్ రెడ్డి ని బిజెపి అధిష్ఠానం ప్రకటించడం పట్ల బిజెపి మండల పార్టీ అధ్వర్యంలో కొయ్యూరు, తాడిచర్ల ప్రధాన సెంటర్లలో ఘనంగా సంబరాలు నిర్వహించి టపాకాయలు కాల్చారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ముడుతనపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో ప్రజలు ఒక కొత్త నాయకత్వం కావాలని ఆకాంక్షిస్తున్నారని కుట్రలు, కుతంత్రాలను, హత్య రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని ఈ ఎన్నికల్లో ప్రజలు నీతి నిజాయితీకి, ఉన్నత విద్య వంతుడైన సునీల్ రెడ్డిని ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల ప్రధాన కార్యదర్శులు గీట్ల శ్రీనివాస్ రెడ్డి, లావుడ్యా శ్రీనివాస్ నాయక్, సభాపత్ నాగరాజు నాయక్, ఉపాధ్యక్షులు రాగం సతీష్ యాదవ్, నేరేడుకొమ్మ సుగుణాకర్ రావు, నాయకులు, ఊట్నూరి శ్రావణ్, గంగాధారి సమ్మయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ నిషాన్ పాష? ఉపాధ్యక్షులు బిజెవైఎం అధ్యక్షులు నూకల మహేందర్, అంగజాల సంజీవ్, మల్లెవేణి రమేష్, ఉదరి మహేష్, గాదనవేని రాజయ్య, తూండ్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

మార్నూరు గ్రామంలో మెరిసిన ఆణిముత్యం

నవతెలంగాణ-గంగారం



మహబూబాద్ జిల్లా గంగారం మండల కేంద్రంలోని పెద్ద ఎల్లాపురం గ్రామానికి చెందిన జున్ను అశోక్ శ్రీలతల పుత్రిక జున్ను లేఖ యాదవ్ హైదరాబాదులోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నిర్వహించిన డిస్టిక్ లెవెల్ బాస్కెట్‌బాల్ పాల్గొని క్రీడలో కీలక పాత్ర పోషించి టీం విజయానికి తోడ్పాటు అందించారు. నుంచి మారుమూల గ్రామం నుండి మా కూతురు స్టేట్ లెవెల్ గేమ్‌కు సెలెక్ట్ కావడం ఆనందంగా ఉందని తల్లిదండ్రులు అన్నారు గ్రామస్తులు లేఖ యాదవ్‌ను అభినందించారు.

కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడుగా పర్వ్యా

నవతెలంగాణ-గార్ల



కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా పెద్ద కిష్టాపురం గ్రామానికి చెందిన గంగావత్ పర్వ్యాను నియమించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పర్వ్యాకు నియామక పత్రాన్ని ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడారవి కుమార్, డిసిసి అధ్యక్షులు భారత్ చంద్రా రెడ్డిలు జిల్లా పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా పర్వ్యా మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు బెల్లయ్య నాయక్, ఎస్‌టి సెల్ జిల్లా అధ్యక్షుడు బొడా రవి, డీసీసీ అధ్యక్షుడు భరత్ చంద్రా రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు ధనియాకుల రామారావు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.



మండల కేంద్రంలో పోలీసు బెటాలియన్ కవాతు

నవతెలంగాణ-గార్ల

నవంబర్ 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలని గార్ల-బయ్యారం సిఐ బాబురావు కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు, ప్రత్యేక దళాలు శుక్రవారం పట్టణ పురవీధులలో భారీ కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా గార్ల-బయ్యారం సిఐ బాబురావు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని, గ్రామాలలో గొడవలు జరిగితే బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ దృష్టిలో ఉంచుకుని పోలీసులకు, ప్రత్యేక దళాలకు శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కవాతులో ఎస్సై బానోత్ వెంకన్న, పోలీసు, ప్రత్యేక దళాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసీలకు సంపూర్ణాధికారం కల్పించాలి

తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్

నవతెలంగాణ-గూడూరు

ఆదివాసులకు సంపూర్ణ అధికారం కలిపించాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని తుడుందెబ్బ మండలాధ్యక్షులు లింగాల కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా 83వ కొమరం భీమ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు మండల కేంద్రంలో ఉన్న కొమురం భీం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్ హాజరై మాట్లాడుతూ ఆదివాసీలకు జల్, జంగల్, జమీన్ సంపూర్ణ అధికారం కలిపించాలని తన జీవితాన్ని త్యాగం చేసి వీరమరణం పొందిన కొమరం భీమ్ ప్రతి ఆదివాసి స్మరించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగ నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య,బ్రాహ్మణపల్లి సర్పంచ్ పూనెం యాకయ్యదొర, పటేళ్ల వజ్జయ్య, ఎర్రయ్య, రామయ్య, బిజ్జ నర్సయ్య, రేగ సురేందర్, సునీల్, మల్లేష్, మంగయ్య, శీను నాగేష్, శ్రీపత్, హరి, ప్రశాంత్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

నవతెలంగాణ-పెద్దవంగర



కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్ రావు అన్నారు. మండలంలోని గంట్ల కుంట గ్రామానికి చెందిన పసుల లచ్చయ్య వృద్ధాప్యంతో శుక్రవారం మృతి చెందారు. మృతుడి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. ఆమె వెంట బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు పాలకుర్తి యాదగిరిరావు, ఈరెంటి శ్రీనివాస్, అశోక్, పూర్ణచందర్ తదితరులు ఉన్నారు.

జర్నలిస్ట్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలకేంద్రంలో నిజం పత్రిక రిపోర్టర్‌గా పనిచేస్తున్న జర్నలిస్ట్ మూడు శ్రీకుమార్ మాతృమూర్తి మూడ్ సీత(శాంతి) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా వారి కుటుంబాన్ని శుక్రవారం టీయూడబ్ల్యూజే (ఐజేయు)మరిపెడ మండల కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టు బృందం సభ్యులు పరామర్శించారు. సీతా చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈ పరామర్శలో జిల్లా సహాయ కార్యదర్శి జిన్నా లచ్చయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గంధసిరి రవి, మండల అధ్యక్షులు ఎస్‌కె సత్తార్ పాషా, అక్తర్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి మచ్చ రాజేష్, కోశాధికారి పర్వతం చంద్రశేఖర్, జర్నలిస్టులు బోడ శ్రీనివాస్, బోడపట్ల వెంకన్న, టి.సురేష్, క్రకుమార్ ఉన్నారు.

పొనుగోడు గ్రామ సర్పంచ్ మృతి

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన బరాస సీనియర్ నాయకులు, సర్పంచ్ నల్లమాస వెంకన్న (55) గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. అర్ధరాత్రి రెండుగంటల సమయంలో అస్వస్థతకు గురికాగా గూడూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. నల్ల మాస వెంకన్న గూడూరు మండలంలో సీనియర్ నాయకులుగా గుర్తింపు పొందారు. టిడిపి పార్టీ మండల అధ్యక్షులు, ఎంపీటీసీ, సొసైటీ డైరెక్టర్ సర్పంచిలుగా పదవి బాధ్యతలను చేపట్టారు. మృతుడికి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జెడ్పి కోఆప్షన్ నెంబర్ ఎండి కాసిం, ఎంపీపీ బానోత్ సుజాత మోతిలాల్, వైస్ ఎంపీపీ ఆరవీరన్న, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి, జిల్లా నాయకులు బీరవెల్లి వేణుగోపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, పునుగోడు ఎంపిటిసి రజిత సోము నాయక్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి, మండల పార్టీ అధ్యక్షులు సునావత్ రమేష్, కాంగ్రెస్ నాయకులు, బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్, బిజెపి మాజీ జెడ్పిటిసి నాయన ధర్మారెడ్డి, జిల్లా నాయకులు మేరెడ్డి సురేందర్, రాంబాబు పరామర్శించారు.

కాంగ్రెస్ నాయకుని సతీమణి మృతి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మోటె శ్రీనివాస్ భార్య లక్ష్మి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ యువ నాయకులు, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తనయుడు ప్రశాంత్ రెడ్డి ఆ పార్టీ నాయకులు పార్థీవ దేహానికి పూల మాల వేసినివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్‌లు వేమళ్ళ సత్యనారాయణరెడ్డి, ఎర్రమల్ల సుధాకర్, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి మెరుగు బాలరాజు గౌడ్, ఉడుత రవి, మేడె శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు కట్ట కృష్ణ, సోషల్ మీడియా ఇంచార్జి పిట్టల సతీష్ తదితరులున్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని శాతాపురం గ్రామానికి చెందిన కంజర్ల ఉప్పలయ్య కడుపు నొప్పితో బాధపడుతూ మృతి చెందడంతో శుక్రవారం కుటుంబ సభ్యులకు దుర్గా భవాని వాటర్ షెడ్యూల్ కమిటీ సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వాటర్ షెడ్ కమిటీలో ఉన్న సభ్యులకు ఎలాంటి హాని జరిగిన ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్ కమిటీ బాధ్యులు ఏలూరి కృష్ణమూర్తి, ఏలూరి యాకన్న, గుగులోతు దేవోజీ, వేల్పుల దేవరాజు, కొసిరబోయిన కృష్ణమూర్తి, మారుతూడు సోమయ్య, పసులాది రాజు, పసులాది యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలే ఆపన్న'హస్తం'గా కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-ఇనుగుర్తి



రాష్ట్రంలో ఎన్నికలకు నెలరోజులే గడువు ఉండడంతో అన్ని పార్టీలు తమ ప్రచారాలు మొదలు పెట్టాయి. గ్రామగ్రామాన తిరుగుతూ.. ప్రచారాస్త్రాలతో ప్రత్యర్థులపై విరుచుకు పడుతున్నారు. తమ పార్టీ మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ.. ఓట్ల కోసం ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలే ఆపన్న'హస్తం'గా కాంగ్రెస్ ప్రచారాం ఇనుగుర్తి మండల కేంద్రంలోని 59వ బూతులో జిల్లా కిసాన్ సేల్ ప్రధాన కార్యదర్శి కొట్టం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారాల హోరు కొనసాగుతోంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతోంది. మహబూబాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ గెలుపే లక్ష్యంగా కొట్టం మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. పార్టీ తరపున ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేందుకు మండలంలోని పార్టీ 50 మంది కార్యకర్తలతో కార్యాలయాన్ని ప్రారంభించారు. మానుకోటలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను కాజేసి.. డబ్బు సంచులతో ఓట్ల కోసం నియోజకవర్గాల్లో సంచరిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను పేదప్రజలకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కార్యదర్శి కొట్టం రామ్ రెడ్డి, జిల్లా యూత్ జనరల్ సెక్రెటరీ సాయి చరణ్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి మలిశెట్టి శ్యామ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, అధ్యక్షుడు దేవులపల్లి వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, మండల మహిళా అధ్యక్షురాలు ఒర్రె కవిత, టౌన్ యువజన అధ్యక్షుడు గండు అజయ్ గౌడ్, మండల ప్రచార కార్యదర్శి చట్టబోయిన యాకన్న, సీనియర్ నాయకుడు బండి వెంకన్న, సుధాకర్ గౌడ్, బూత్ అధ్యక్షుడు వల్లపు రాములు, మండల యువజన ఉపాధ్యక్షుడు నదునూరి ప్రశాంత్, దోర్ల రాములు, సుధాకర్, శంకరయ్య కుంచాల రమేష్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచార రథంకు పూజ...

మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురెళ్ళి సతీష్ అధ్వర్యంలో ఇనుగుర్తి మండలంలో ప్రచారం చేపడుతున్నారు. అనంతరం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రచార రథం పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండలంలోని అంబేద్కర్ కూడలి నుండి బస్టాండ్ ఏరియా వరకు ఘనంగా ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వల్లముల మురళి, ఉపాధ్యక్షుడు దేవులపల్లి వెంకన్న, మండల అధికార ప్రతినిధి మలిశెట్టి శ్యామ్, కిసాన్ సేల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టం మహేందర్ రెడ్డి, జిల్లా నాయకుడు గుజ్జునూరి బాబురావు, కాంగ్రెస్ నాయకులు చిన్నాలకట్టయ్య,ఎంపిటిసి కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, మెట్టు రాజు, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు సూర్య నాయక్, ప్రచార కార్యదర్శి చేట్టబోయిన యాకయ్య, మండల కోశాధికారి కుంచాల రమేష్, ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, అయ్యగారి పెల్లి అధ్యక్షుడు మామిడి జనార్దన్, ఉప సర్పంచ్ వెంకన్న, మహిళ మండలాధ్యక్షురాలు ఒర్రె కవిత, బూర ఇస్తారి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంకలి రాము, జాటోత్ కిషన్, ఖలీల్, కిరణ్, సోమయ్య సూరయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.



తానా ఆధ్వర్యంలో 'వందే విశ్వమాతరమ్'

నవతెలంగాణ-హన్మకొండ

నవంబర్ 9 నుండి చిగురుమళ్ళ శ్రీనివాస్ 100 దేశాలలో 'వందే విశ్వమాతరమ్' పేరుతో శాంతి సద్భావనా యాత్ర నిర్వహించనున్నారు. ఈ యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలోతెలుగు శాఖా అధ్యక్షులు బాలయ్య, అధ్యాపక బృందం సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి సద్భావనా యాత్ర చేపట్టడం అభినందనీయం అన్నారు. నవంబర్ 9 న యాత్ర ఆఫ్రికా ఖండంలోని బోట్స్‌వాన్‌లో యాత్ర ప్రారంభం అవుతుందన్నారు. కార్యక్రమంలో సమన్వయ కర్త జనశ్రీ జనార్ధన్ వందే విశ్వమాతం గీతాలాపన చేసి అభినందనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సమన్వయ కర్త జనశ్రీ జనార్ధన్ కుడికాల, అధ్యాపక బృందం చంద్రకళ, పాండుల సాయిలు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.

పాలక పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులను నిలదీయండి

నవతెలంగాణ-బయ్యారం

విద్యారంగాన్ని విస్మరించి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న పాలక ప్రభుత్వాల అభ్యర్థులను అడుగడుగునా నిలదీయాలని, ఎన్నికల్లో విద్యారంగాన్ని ఎలా అభివృద్ధి చేస్తారో ఆయా పార్టీలు మేనిఫెస్టోలో చేప్పాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊతమిచ్చే నిర్ణయాలు తీసుకుంటున్నారని, రాష్ట్రంలో ప్రస్తుతం పేద బడుగు బలహీన వర్గాలకు విద్య అందరికీ సమానంగా అందే పరిస్థితి లేదని, అందరికీ సమాన విద్యను అందిస్తూ విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యార్థులను యువతను మోసం చేసి మోసపూరిత హామీలతో ఎన్నికలకు వస్తున్నారని, బిఆర్ఎస్‌ను ఓడించాలన్నారు. రాష్ట్రంలో దాదాపు 5000 కోట్లు పెండింగ్స్ స్కాలర్షిప్‌లు ఉన్న విడుదల చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక పాఠశాలలు శిథిలావస్థలో ఉన్నవాటి గురించి కనీసం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్, భాస్కర్, అనిల్, సాయి, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

మిర్చి రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

డోర్నకల్ మండలంలోని పెరుమాండ్ల సంకీస గ్రామంలో గురువారం రాత్రి ఎస్సారెస్పీ కెనాల్ నీటి ప్రవాహం ద్వార కొట్టుక పోయిన మిర్చి రైతులను ఆదుకోవాలని రైతుసంఘం జిల్లా కార్యదర్శి శెట్టివెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం డోర్నకల్ మండలంలోని వివిధ గ్రామాలలో మిర్చి పంట కొట్టుకుపోయిన రైతులను సందర్శించి మాట్లాడారు. కాల్వ సామర్థ్యానికి మించి మించి నీరు రావడం వలన నాయిని మంగమ్మ నాయిని లింగరాజు మిర్చి తోటలు 1.20 ఎకరాలు మొత్తం కొట్టుక పోయాయి. ఎపుగా కాపుకు వచ్చిన తోట సుమారు5లక్షలు నష్టం వాటిల్లిందన్నారు. అధికారులు సందర్శించి పంటల నష్టాన్ని అంచనా వేసి రైతులకు పరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. అట్టి రైతులకు 5లక్షల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాళ ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల నాయకులు రామగాని మారుకొండయ్యా, షేక్ జహీర్, నాయిని సతీష్ రైతులు పాల్గొన్నారు.

ఓటుహక్కును సద్వినియోగం చేసుకోండి

జిల్లా స్వీఫ్ నోడల్ ఆఫీసర్ వినోద్ కుమార్

నవతెలంగాణ-జనగామ

ఓటర్లు తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని జిల్లా స్వీఫ్ నోడల్ ఆఫీసర్ వినోద్ కుమార్ అన్నారు. కేంద్ర,రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్, సి హెచ్.శివలింగయ్య ఆదేశాల మేరకు శుక్రవారం జనగామ పట్టణంలోని జనగామ చౌరస్తా, కోర్ట్ సెంటర్, వివిధ వాడల్లో తెలంగాణ సాంస్కృతిక సారథులచే ఓటు హక్కు వినియోగంపై క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా నోడల్ అధికారి వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఓటరు ఓటును అమ్ముకోకుండా సద్వినియోగం చేసుకునే హక్కు, బాధ్యత ఉందన్నారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు, ప్రధాన కూడళ్లలో హోర్డింగ్స్, ఫ్లెక్సీస్ ద్వారా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో పాల్గొని తమ ఓటును పక్కాగా వేయాలని సూచించారు. అందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. డిపిఆర్‌ఓ మాట్లాడుతూ ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కలిగించడంలో సాంస్కృతిక విభాగం ప్రతినిధులు చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ రోజు జనగామలో జరిగిన ప్రచార కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతిక సారధులు రత్నం, శంకర్, గణేష్, సంజీవ, కనకరాజు, చందు, సోమయ్య, స్వప్న, పద్మ, మమత, రంజాన్ బి తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపురంలో కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని వెంకటాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గం ఇంఛార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం కాంగ్రెస్ జిల్లా నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మొగుళ్ళ లింగన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి గుండాల వెంకన్నల అధ్వర్యంలో బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేపట్టి గడప గడపకు కాంగ్రెస్ పల్లె పల్లెకు జానమ్మ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను ఇంటిఇంటికి ప్రచారం చేస్తూ రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ అభ్యర్థిని యశస్వినీ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేపట్టారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఉషా,మండల ఉపాధ్యక్షురాలు శీలం హరిత, గ్రామ మహిళ అధ్యక్షురాలు బొలగాని సోమలక్ష్మి, వార్డు సభ్యులు రాయి పెల్లి పద్మ నారాయణ, యూత్ అధ్యక్షుడు మద్దెల సురేష్ నాయకులు తోలుపునూరి వెంకన్న,బానోత్ హుస్సేన్,బానిత్ వెంకన్న, తోనుపునూరి రాజు, గుడిల శీను తదితరులు పాల్గొన్నారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే : ఇందిర

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని నియోజక వర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. శుక్రవారం నియోజక వర్గ కేంద్రంలో ఆపార్టీ కార్యాలయంలో రఘునాథ పల్లి మండలం కుర్చపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్, టీడీపి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు ఇందిర ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ పాలనలో ప్రతీ కుటుంబానికి అన్యాయం జరిగిందన్నారు. ఇంట్లో నలుగురికి పెన్షన్ ఉన్న రద్దు చేసి ఒకరికి మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. నిత్యావసర ధరలు పెరగడంతో సామాన్యుడిపై పెనుభారం పడిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఇళ్లు లేని ప్రతే పేదవానికి ఇళ్లు కట్టిస్తామన్నారు. ఆరు గ్యారెంటీలు తప్పక అమలు అవుతాయని అన్నారు. రూ. 4వేల పింఛన్, రూ. 500 లకే గ్యాస్ సిలెండర్ అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించి ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తోటకూర రమేష్, వార్డు సభ్యులు వెంకటయ్య, స్వామి, రాజ్ కుమార్,శంకర్, రాములు, రాహుల్, రాజు, సాయికుమార్, దశరథ, కనకయ్య, వెంకట స్వామి, ఐలయ్య, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ మండలం ఓబుల్‌కేశ్వాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని శుక్రవారం ఆ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర కృష్ణ స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి గ్రామాల్లో మహిళల ఆదరణ పెరుగుతుందన్నారు. 10 ఏళ్ళుగా కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె కార్యకర్తలను కోరారు.ఈకార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భాదిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలం జీడికల్ గ్రామంలో కొద్ది రోజుల క్రితం నల్ల నర్సయ్య మాతృమూర్తి కిష్టమ్మ అనారోగ్యంతో మరణించగా మండల కాంగ్రెస్ పార్టీ, జీడికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ, ఆధ్వర్యంలో శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. పరామర్శించిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి,లింగాలఘణపురం మండల సర్పంచ్ సాదం విజయ మనోహర్, మాజీ పిఏసీఎస్ డైరెక్టర్ నీలం మోహన్,సీనియర్ నాయకులు దామెర నాగరాజు, మోత్కుపల్లి ఆగయ్య,కొండబోయిన రాజు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీటకొరు సంపత్,గ్రామ శాఖ అధ్యక్షుడు కొండబోయిన మహేష్,ఉపాధ్యక్షుడు రామనర్సయ్య,యూత్ అధ్యక్షుడు శనిగరం సురేష్, షాపురం నరేష్, అయిలేష్, ఉప్పలయ్య, దుర్గాప్రసాద్, కె.నరేష్ తదితరులు ఉన్నారు.



వందే విశ్వమాతరం శాంతి సద్భావన యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-జనగామ

వందే విశ్వమాతరం శాంతి సద్భావన యాత్ర పోస్టర్‌ను శుక్రవారం జిల్లా కేంద్రంలో జనగామ జిల్లా వందే విశ్వమాతరం తానా సమన్వయకర్త బుదారపు లావణ్య అధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ తానా ఆధ్వర్యంలోనవంబర్ 9 నుంచీ చిగురుమళ్ళ శ్రీనివాస్100 దేశాలలోశాంతిసద్భావనాయాత్ర, రెండేళ్ల పాటు సాగనున్న సాహిత్య, సాంస్కృతిక, సామాజిక చైతన్యప్రపంచయాత్ర అనిఅన్నారు. వంద దేశాలలోని వందకు పైగా తెలుగు సంఘాల సంయుక్త నిర్వహణలో జరుగుతున్న మహా అక్షర యజ్ఞమని తెలిపారు. తానా అధ్యక్షుడు నిరంజన్ శంగవరపు, వందేవిశ్వమాతరమ్ చైర్మన్ జయశేఖర్ తాళ్ళురి సారథ్యంలో కొనసాగుతుందని అన్నారు. బోట్స్ వానా తెలుగు సంఘం అధ్యక్షులు తోట కూర వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో ఆఫ్రికా దేశాల యాత్ర సాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కల్నల్ డాక్టర్ కల్నల్ బిక్షపతి, జి.వై గిరి ఫౌండేషన్ చైర్మన్ జి.కృష్ణ, జనగామ రచయితల సంఘం అధ్యక్షులు అయిలా సోమనరసింహాచారి, కవి హదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరా చారి, శ్రీ శ్రీ కళావేదిక జనగామ జిల్లా అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, జ.ర.సం గౌరవ అధ్యక్షులు పొట్ట బత్తిని భాస్కర్,కొట్టే శ్రీలత, డాక్టర్ వేముల సదానందం, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, గడ్డం మనోజ్ కుమార్, అంబాల శివనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అందరి చూపు కాంగ్రెస్ వైపే : ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే చూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తామని ఆపార్టీ యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ విశ్వకర్మ సంఘం నాయకులు డిసిసి కార్యాలంయలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి ప్రశాంత్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తుందన్నారు.10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం మాయ మాటలతో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు ఉడుత రవి, ఆకుల లక్ష్మయ్య, మీడియా ఇంచార్జి పిట్టల సతీష్, బండారు శ్రీనివాస్, పిక్క బీరప్ప, నాంపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రూ.3 కోట్ల నగదు, బంగారం సీజ్ : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ ఎన్నికలు-2023 షెడ్యూల్ ప్రకటించినప్పటి నుండి నేటి వరకు రూ.2,90,14,350 నగదును,770గ్రాముల వెండితోపాటు 5522.31 గ్రాముల బంగారాన్ని సీజ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 685 బెల్ట్ షాపులను మూసివేయించామని, 39,073.67 లీటర్ల లిక్కర్‌ను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు జిల్లాకు కేంద్ర బలగాలు వచ్చాయని, అక్రమ మద్యం, డబ్బు తదితర వస్తువులు రవాణా చేయకుండా పకడ్బందీగా తనిఖీలను నిర్వహిస్తున్నామని, చెక్ పోస్టుల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉంటున్నారని ఆ ప్రకటనలో వివరించారు.

మైనార్టీలను విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వం

నవతెలంగాణ-జఫర్‌గడ్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలను విస్మరించి ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని కాంగ్రెస్ మైనార్టీ మండల అధ్యక్షుడు ముక్తార్ అలీ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ప్రకటన విడుదల చేస్తూ మైనార్టీ రిజర్వేషన్ చేస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వం మైనారిటీలను మోసం చేసిందని మండిపడ్డారు.మైనార్టీలకు లక్ష రూపాయల రుణాలు ఇస్తామని వారి కార్యకర్తలకు ఇచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో మైనార్టీలకు ఒరిగింది ఏమి లేదన్నారు. కడియం శ్రీహరి అల్లుడు మైనార్టీ ఓట్లను ఎలా అడుగుతారని, మీ మామ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గానికి ఏం చేశాడని ఓట్లు అడుగుతున్నామని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వీరు చేసింది ఏమీ లేదు తెలంగాణ ప్రజలు మిమ్మల్ని ఇంట్లోకి పంపడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఇచ్చిన కాంగ్రెస్ గెలిపిస్తే ఆరు పథకాలు అమలు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ పార్టీ ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని సిరిపురం గ్రామంలో ప్రచారంలో శుక్రవారం భాగంగా డోర్ టు డోర్ ప్రోగ్రాం కారు గుర్తుకు ఓటేసి కడియం శ్రీహరి గెలుపు కొరకై సిరిపురం గ్రామంలో గడపగడప కార్యక్రమం చేశారు. లింగాలనుపురం మండలం కుందారం గ్రామంలో 269 బూత్ నెంబరులో బిఆర్ఎస్ స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి యొక్క గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం చేస్తూ మేనిఫెస్టో గురించి వివరించారు. ఇందులో భాగంగా269 బూత్ కన్వీనర్ గంగసాని రంజిత్ రెడ్డి. పిఎస్‌సిఎస్‌సి డైరెక్టర్ పాలమాకుల నరసయ్య. మండల రైతు కమిటీ మెంబర్ కాచరాజ చంద్రశేఖర రావు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు బిక్షపతి, వార్డు సభ్యులు సజన ఉప్పలయ్య, పాలమాకుల యాకన్న, గుగ్గిల రాజు, రేసుప్పలయ్య మరియు నాయకులు గడ్డం యాదగిరి, బొమ్మల భాస్కర్, సజ్జన సతీష్, గుగ్గిల నాగరాజు, మహమ్మద్ అస్రం పాషా, పాలమాకుల నాగరాజు, పాలమాకుల రమేష్, షాడ శ్రీకాంత్, చిరంజీవి, బి. రాజు, వంగ గట్టయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైపే తెలంగాణ ప్రజలు

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ నాయకుల దోపిడి పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను భారీ మెజారిటీతో గెలిపించబోతున్నారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధి హనుమకొండ జిల్లా 55వ డివిజన్ భీమారంకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ నుంచి పలువురు సీనియర్ నాయకులు రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు ఆధ్వర్యంలో బీజేపీ సీనియర్ నాయకులు కొంక హరిబాబు, భీమారం కాంటెస్టెడ్ కార్పోరేటర్ గడ్డం శివరామక్రిష్ణతో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురికి రేవంత్‌రెడ్డి కండువా కప్పి స్వాగతించారు. బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం అప్పుల పాలైందని, భవిష్యత్తులో చదువుకున్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా దక్కవని గ్రహించిన తెలంగాణ ప్రజలు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించేందుకు కంకణబద్ధులై పార్టీ అభ్యర్థులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ మంగళహారతులు పాలుకుతున్నారని అన్నారు.

టిబి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-గార్ల

టిబి వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి తగిన జాగ్రత్తలు తీసు కోని టిబి నివారణకు పాటు పడాలని ముల్కనూరు సిహెచ్‌వో సక్కుబాయి అన్నారు. మండల కేంద్రంలోని సబ్ సెంటర్-3లో శుక్రవారం టిబి వ్యాధి క్యాంపును పిహెచ్‌సి అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోప్రదర్శన నిర్వహించారు. ప్రాణాంతకమైన టిబి వ్యాధికి వైద్యుల సూచనలు మేరకు మందులను వాడితే నయమవుతుందని, ఎవరు కూడా భయం పెట్టు కోవద్దని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ క్యాంపులో28 మంది రోగులుల నుండి శాంపిల్ సేకరించారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, సిబ్బంది రాధాకృష్ణ, ఇస్మాయిల్, రాము, జయరాం, గోపి, అనిల్, ఎఎన్ యంలు, ఆశాలు పాల్గొన్నారు.

జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

నవతెలంగాణ-వరంగల్



రాష్ట్ర శాసన సభ ఎన్నికల సందర్భంగా వరంగల్ జిల్లాకు కేటాయించబడిన ఎన్నికల వ్యయ పరిశీల కులు అమిత్ ప్రతాప్‌సింగ్‌ను శుక్రవారం ఎన్ ఐ టీ అతిథి గృహంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య కలసి పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం ఎన్నికలలో వ్యయ లెక్కింపునకు ఏర్పాటు చేసిన, కమిటీలు, బృందాలు, వాటి పనితీరును వివరించారు.ఇప్పటి వరకూ స్వాధీనం చేసుకున్న, అప్పగించిన నగదు, మద్యం గురించి వ్యయ పరిశీలకులకు వివరించారు.ఆర్డీవో వాసు చంద్ర, జిల్లా సహకార అధికారి సంజీవ రెడ్డి, జెడ్పి సీఈఓ కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

జాతీయస్థాయి పోటీలకు గురుకుల విద్యార్థిని ఎంపిక

నవతెలంగాణ-కాజీపేట



జాతీయస్థాయిలో జరుగుతున్న37వ జాతీయ జూడో క్రీడలలో కాజీపేట మండలం మడికొండ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో జూడో అకాడమీలో శిక్షణ పొందుతున్న ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థిని కే.అనూష ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థిని కళాశాల ప్రిన్సిపాల్, హనుమకొండ డీసీవో డి.ఉమామహేశ్వరి అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గోవాలో నవంబర్ 4 నుండి 9వ తేదీ వరకు జరుగుతున్న జాతీయ స్థాయి క్రీడలో గురుకుల కళాశాల విద్యార్థి పాల్గొనడం ఎంతో గర్వంగా ఉందన్నారు. పోటీలో పాల్గొంటున్న అనూషను, జూడో కోచ్ నాగరాజు,పిడి జి.పద్మ, పిఇటి జె.సరితలను వరంగల్ ఆర్‌సీవో ఎస్.విద్యారాణి అభినందించారు.

డిఎస్పీ తూర్పు అభ్యర్థిగా చంద్రకళ

నవతెలంగాణ-కాశిబుగ్గ

ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) వరంగల్ తూర్పు నియోజకవర్గ అభ్యర్థిగా నగరంలోని గోవిందరాజుల గుట్ట ప్రాంతానికి చెందిన హైకోర్టు అడ్వకేట్ పోలెపాక చంద్రకళ ఎంపికయ్యారు.ఈమేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డీఎస్పీ వ్యవస్థాపకుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ సమక్షంలో డీఎస్పీలో చేరారు. అనంతరం డిఎస్‌పి తూర్పు అభ్యర్థిగా చంద్రకళకు బిఫామ్ అందజేశారు.

విశ్వబ్రాహ్మణ మహాజన సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-హనుమకొండ

ఈనెల 5 నజరిగే విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మహాజన సభను విజయవంతం చేయాలని కేయూ విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం సలహాదారులు, హనుమకొండ జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కోశాధికారి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ కోరారు. వోపా ఉపాధ్యక్షులు డాక్టర్ మారేడుగొండ బ్రహ్మయ్యతో కలిసి శుక్రవారం విశ్వవిద్యాలయంలో మహాజన సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి బోధన, బోధనేతర సిబ్బందికి అందించి మాట్లాడారు. మహాజనసభ మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ ఉప్పల్ భగాయత్ లోని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ భవన నిర్మాణ ప్రాంగణంలో జరుగుతుందని, కాకతీయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న బోధన,బోధనేతర సిబ్బంది పెద్దఎత్తున సభకు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకు లు డాక్టర్ సుద్దాల విద్యాసాగర్, శ్రీరామోజు కష్ణమూర్తి, బెజ్జంకి శ్రీనివా సచారి, పూసాల రామకష్ణ, శ్రీరామోజు రమేష్‌చారి, ఉద్యోగులు పాల్గొన్నారు.

శాయంపేట : ఈనెల 5న హైదరాబాదులో చేపడుతున్న తెలంగాణ విశ్వబ్రాహ్మణ మహాజన సభను వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు వినుకొండ శంకరాచారి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సభ జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను శుక్రవారం ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వంగాల పరమేశ్వర్, సభ్యులు రామగిరి రమేష్, శ్రీరామోజు ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-పరకాల

మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు బొచ్చు అనంత్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో విద్యార్థి నాయకులతో విశ్వరూప మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మందకష్ణ ఆధ్వర్యంలో ఈనెల 11న హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్ మైదానంలో మాదిగల విశ్వరూప మహాసభ జరగనున్న నేపథ్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతున్న తరుణంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మురళి, నాయకులు తేజ, సాయి, గాంధీ, సజన, మానస తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఉద్యమకారుడి రాజీనామా

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు తెలంగాణ శ్రీనివాస్ నాయక్ శుక్రవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు విలేకరుల సమావేశంలో ఆయన చెప్పారు. ఆత్మాభిమానాన్ని చంపుకోలేక బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని, తెలంగాణ నా జన్మ హక్కు అంటూ పోరాటాలు చేశానని, అందులో భాగమైన తోటి ఉద్యమకారుడు నేటి నర్సంపేట శాసనసభ్యులు మాకు ఎలాంటి గుర్తింపు ఇవ్వడం లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో పోలీసు కేసులు పెట్టిన మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా ఇబ్బందులు గురి చేస్తున్న ముందుండి ఎదురొడ్డి పోరాడమన్నారు. తెలంగాణ శ్రీనివాస్ నాయక్ దుఃఖం, భావోద్వేముతో, కన్నీటి పర్వంతో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ భవిష్య కార్యాచరణ తెలియజేస్తానని విన్నవించారు.

రోడ్డు ప్రమాదంలో మెకానిక్ మృతి

నవతెలంగాణ-కమలాపూర్



లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఘటనలో బూర వెంకటరమణ (42) అనే మెకానిక్ దుర్మరణం పాలయ్యారు. స్థానికులు తెలిపిన వివ రాల ప్రకారం మెకానిక్ వెంకటరమణ బైక్ పై వెళుతుండగా కానిపర్తి నుండి కమలాపూర్‌కు వస్తున్న లారీ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా లారీని నడుపుతూ బైకును ఢీకొట్టడంతో రోడ్డు ప్రమాదంలో మెకానిక్ తలకు తీవ్ర గాయమై సంఘటన స్థలంలోనే మృతి చెందారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

ఆరు గ్యారంటీ పథకాలు పక్కా అమలు : పొన్నం

నవతెలంగాణ-భీమదేవరపల్లి



కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మేనిఫెస్టో ఆరు గ్యారంటీ పథకాలు పక్క అమలు చేసి చూపిస్తామని హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు మండలంలోని వీర్ల గడ్డ తండా మల్లారం రసూల్ పల్లి చంటయ్యపల్లి కొత్తకొండ ధర్మారం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం శుక్రవారం నిర్వహించారు హుస్నాబాద్ నియోజకవర్గంలోని గౌరవెల్లి ప్రాజెక్టు ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 70శాతం పనులు పూర్తి చేసిందన్నారు. పదేళ్లలో స్థానిక ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ప్రాజెక్టును పూర్తి చేయడంలో నిర్లక్ష్యం చూపారని ఆరోపించారు. పదేళ్లలో అభివృద్ధి జరగలేదని చూపిస్తానని సవాలు విసిరారు. ఒక్క డబుల్ బెడ్‌రూమ్ నియోజకవర్గంలో ఇవ్వలేని స్థితిలో ఎమ్మె ల్యే పని చేశారని అన్నారు. ఈ సందర్భంగా కొత్తకొండ సర్పంచ్ దూడల ప్రమీల సంపత్ ఉప సర్పంచ్ సిద్ధమల్ల కృష్ణ, వివిధ గ్రామాల బిజెపి టీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు అశోక్ ముఖర్జీ కోడూరు సరోజన సీనియర్ నాయకులు చంద్రశేఖర్ గుప్తా కొలుగూరి రాజు చిదురాల స్వరూప, ఆదరి రవీందర్, ప్రొఫెసర్ వీరన్ననాయక్, డాక్టర్ ఏదులాపురం తిరుపతి, పిడిశెట్టి కనకయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు

నవతెలంగాణ-ఆత్మకూర్

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బెల్ట్ షాపులు ఎవరు నిర్వహించద్దని హెచ్చరికలు జారీ చేసిన యదేచ్ఛగా నిర్వహిస్తున్న బెల్టు షాపులపై సీఐ రవిరాజు దాడులు చేసి మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం రాత్రి ఆత్మకూరు మండలం చౌళ్లపల్లి గ్రామంలో అల్లం రమేష్ అనే వ్యక్తి బెల్ట్ షాప్ నిర్వహిస్తుండగా సీఐ రవిరాజు పోలీసులతో దాడి చేసి 7,120 రూపాయల విలువ గల మద్యం ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేస్తామని సీఐ రవిరాజు తెలిపారు. ఎవరైనా అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే సహించేయలేదని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఎస్ఐ రాజేష్ రెడ్డి, కలీం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చెరువులు, గుట్టలను దోచుకున్న ధర్మారెడ్డిని సాగనంపాలి

- పరకాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్‌రెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూర్

దళితులను, బీసీలను, ఎస్టీలను అవమానించిన దౌర్భాగ్యుడు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి గుణపాఠం చెప్పాలని పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్‌రెడ్డి పిలు పునిచ్చారు. శుక్రవారం ఆత్మకూరు మండలం కటాక్షపూర్, హౌస్‌బుజుర్గ్, కందిబండ, నీరుకుళ్ల, పెంచికలపేట,పెద్దాపూర్ గ్రామాల్లో మహిళలు మంగళ హారతులు, బోనాలతో రేవూరి ప్రకాష్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. గ్రామ గ్రామాన పుష్పాభిషేకం తో ప్రజలు మహిళలు స్వ చ్ఛందంగా మీకు అండగా మేముంటా మని భారీ మెజార్టీతో గెలిపిం చుకుంటామని స్వాగతం పలికారు. రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజక వర్గంలోని చెరువులను కుంటలను గుట్టలను దోచుకున్న ధనంతో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాలను దురాహంకారపు మా టలతో అవమానించిన దౌర్భాగ్యుడు చల్లా ధర్మారెడ్డి అని మండిపడ్డారు. నీ అవినీతి అక్రమాలు ప్రజలు చూస్తున్నారని..నీ దౌర్జన్యాలు, దాడులు ఇక సాగదని చల్లా ధర్మారెడ్డి ని ఘాటుగా హెచ్చరించారు. నీరుకుళ్ల పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థిని నేను నాపై చూపిస్తున్న మీ ఆదరభిమానాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. పరకాల ఇన్చార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ దోచుకున్న ధనాన్ని ఓట్లకు నోట్లు ఇచ్చి కొనాలని చూస్తున్న చల్లా ధర్మారెడ్డి ఇచ్చే నోట్లు తీసుకొని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓట్లు వేయాలన్నారు. గుట్టలను చెరువులను దోచుకున్న ధర్మారెడ్డికి దిమ్మతిరిగేలా ప్రజలు గుణపాఠంచెప్పాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ భీమగాని సౌజన్య, ఎంపీపీ మార్క సుమలత రజనీకర్‌గౌడ్, జెడ్పీటీసీ కక్కెడర్ల రాధికరాజుగౌడ్, కమలాపురం రమేష్, సర్పంచ్ పర్వతగిరి రాజు, బీరం సునంద సుధాకర్ రెడ్డి, సర్పం చులు కంచ ర వికుమార్, ఎంపీటీసీలు బీరం రజనీకర్ రెడ్డి, పోగుల ఇంది రా రాసిరెడ్డి, ఎండి గఫూర్, అర్షం వరుణ్ గాంధీ, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు : ఆరూరి

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ మూడవ డివిజన్ పరిధిలోని కొత్తపేట, ఆరేపల్లి, పైడిపల్లిలో వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఊరూర మంగళ హారతులతో కోలాట బతుకమ్మ ఆటపాటలతో ఆరూరి రమేష్ కు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుండి నాయకులు యువకులు మహిళలు పార్టీలో చేరగా వారికి ఆరూరి రమేష్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గడపగడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి బంగారు తెలంగాణ సమగ్ర అభివద్ధిలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు విమోచన చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, రైతుబంధు జిల్లా అధ్యక్షురాలు ఎల్లావుల లలిత యాదవ్, కార్పొరేటర్ శిభారాణి అనిల్, డివిజన్ అధ్యక్షుడు నేరెళ్ల రాజు, సొసైటీ చైర్మన్ ఇట్యాల హరికష్ణ నాయకులు శ్రీనివాస్, వెంకన్న, బిక్షపతి,రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు పర్వతగిరి మండల కేంద్రంలో శుక్రవారం గడప గడపకు తిరుగుతూ కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో పర్వతగిరి స్థానిక ప్రజాప్రతినిధులు, బూత్ ఇన్చార్జిలు, 100ఓట్ల బాధ్యులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. మండలం లోని గోరుగుట్ట తండా లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరూరి రమేష్ అన్న గెలుపు కోసం గోరుగుట్ట సర్పంచ్ బానోతు వెంకన్న నాయక్, దేవేందర్ నాయక్, బానోత్ రమేష్ నాయక్, సుమన్ నాయక్, సురేష్, 100 ఓట్ల ఇన్చార్జిలు అజ్మీరా దేవేందర్, బానోత్ రెడ్డి, బానోత్ సుమన్, బానోత్ భాస్కర్, గూగులోతు శ్రీను, బానోత్ వెంకన్న, సుధాకర్, మోహన్, కో ఆప్షన్ సభ్యుడు దేవేందర్‌లు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ రాపాక రేణుక నాగయ్య, ఏర్పుల శ్రీనివాస్, ఏకాంతం, జంగిల్ బాబు, ఎర్రబెల్లి వెంకటేశ్వర్ రావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అరూరికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు

మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన నారాయణపురం గౌడ్ సంఘం సొసైటీ సభ్యులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ సమక్షంలో శుక్రవారం ముకుమ్మడిగా పార్టీలో చేరి ఎమ్మెల్యే అరూరి రమేష్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీలో వారికి రమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పట్టాపురం ఏకాంతం గౌడ్, ఏడు దొడ్ల జితేందర్ రెడ్డి, గొర్రె దేవేందర్, ఎర్రబెల్లి వెంకటేశ్వరావు, బొమ్మెర యాకాంతం, బొమ్మెర లింగమూర్తి, జనగాం యాకాంతం తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : సంక్షేమ పథకాల అమలులో తెలంగాణను నెంబర్ వన్ స్థానంలో నిలిపిన బీఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ ఓటర్లను అభ్యర్థించారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రంలో నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి గట్టురాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్‌ను లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు కందుకూరి చంద్రమోహన్, పిట్టల కుమారస్వామి, వీసం సురేందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, మేకల రమేష్, బోడ యుగందర్, వల్లాల యాదగిరి, పెద్దమ్మ రమేష్, పెద్దమ్మ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

దేవన్నపేట నుంచి బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

గ్రేటర్ 65వ డివిజన్ పరిధి దేవన్నపేట నుంచి హనుమకొండ జిల్లా ఆత్మ డైరెక్టర్ పంజాల భూపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో శ్రీపతివాడ యాదవ సంఘం యూత్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన యూత్ సభ్యులు 1వ వార్డు మెంబర్ శ్రీపతి రామచందర్, శ్రీపతి హరీష్, శ్రీపతి ప్రశాంత్, శ్రీపతి రాజకుమార్, ఆవుల రాజకుమార్, ఆవుల నాగరాజు, శ్రీపతి రాజు, సల్వాల ఓదెలు, కాగిత రమేష్, గణబోయిన రాజు, శ్రీపతి శ్రీనివాస్, శ్రీపతి కుమారస్వామి, శ్రీపతి రాకేష్, శ్రీపతి రాజు, శ్రీపతి తిరుపతి, శ్రీపతి రామచందర్, మెరుగు అరవింద్, శ్రీపతి మహేష్, గనబోయిన దీపక్, కాంగ్రెస్ పార్టీ నుండి ఆరూరి రమేష్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవన్నపేట గ్రామ పార్టీ అధ్యక్షులు రాజు (మైఖేల్), మహిళా నాయకురాలు శ్రీపతి రాజక్క, కొండ నాగరాజు, కాగితోజు విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

తండ్రి చితికి తలకొరివి పెట్టిన కూతుళ్లు

నవతెలంగాణ-శాయంపేట



చిన్నప్పుడే తల్లి మరణించగా, తండ్రి అన్ని తానై తల్లి లేనిలోటు లేకుం డా నిరుపేదగా ఉన్నప్పటికీ ఇద్దరు కుమార్తెలను పెంచి పోషించాడు. గుండె పోటుతో బాధపడుతూ మరణించగా ఇద్దరు కూతుళ్లు తండ్రి చితికి తలకొరివి పెట్టి కుమారులు లేనిలోటును పూడ్చివేశారు. వివరాల్లోకి వెళితే... మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన కొండి రాజశేఖర్ కడు నిరుపేద కుటుంబానికి చెందినవాడు. భార్య 10ఏళ్ల క్రితం మరణించగా ఇద్దరు కుమార్తెలు శ్రీనిధి, శివానీలను తల్లి లేని లోటు లేకుండా అల్లారుముద్దుగా పెంచి పెద్దచేశాడు. పెట్రోల్ బంకులో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటు న్నాడు. గత రెండునెలల క్రితం ఆరోగ్యం సహకరించకపోవడంతో ఇంటి వద్దనే ఉంటున్నాడు. శుక్రవారం గుండెపోటు రావడంతో ఎంజీఎం లో చికిత్స పొందుతూ మరణించాడు. అతని బౌతికకాయాన్ని కొప్పుల గ్రామానికి తీసు కురాగా ఉండడానికి ఇల్లు కూడా లేదు. గ్రామస్తుల సహకారాలతో అతని కి దహన సంస్కారాలు నిర్వహించగా ఇద్దరు కుమార్తెలు తండ్రి చితికి నిప్పంటించి తమ రుణాన్ని తీర్చుకున్నారు. ఈ దృశ్యం చూపరులను కంటతడి పెట్టించింది

నాయినికి వ్యతిరేకంగా పోటీ చేస్తా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నాయిని రాజేందర్‌రెడ్డి కి ఓటు వేయొద్దని కాంగ్రెస్ పార్టీకి నేను వ్యతిరేకం కాదు ఒక్క రాజేందర్ రెడ్డికి మాత్రమే వ్యతిరేకినని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముద్ర తోట అనిల్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాయిని రాజేందర్ రెడ్డి గతంలో పశ్చిమ లో పోటీ చేసిన అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డికి ఆరు కోట్ల రూపాయలకు అమ్ముడుపోయిన రాజేందర్ రెడ్డి మళ్ళీ పోటీలో నిలిచి అమ్ముడు పోయేందుకు సిద్ధమయ్యాడని ఆయన విమర్శించారు. శనివారం పెద్ద ఎత్తున ప్రజలతో వెళ్లి కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో నాయకులు ఎ.రాజేష్, ఎల్.పవన్, ప్రమోద్, రాకేష్ కష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసిన వారికే పట్టం కట్టాలి

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హయంలోనే శాయంపేట మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో అభివృద్ధి చేసిన వారికే ప్రజలు పట్టం కట్టాలని సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరికిల్ల ప్రసాద్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, చల్ల శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి, తిరుపతి, కిరణ్, సమ్మయ్య, మోహన్ రెడ్డి, ఐలయ్య, శంకర్, భాస్కర్, దిలీప్, రాంరెడ్డి, కుమారస్వామి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-శాయంపేట

బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివద్ధి పనులను చూసి వైయస్సార్ సిపి మండల అధ్యక్షుడు అల్లే అర్జున్ బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం అర్జున్‌తో పాటు ఎంసీపీఐ జిల్లా నాయకులు పింగళి రాజిరెడ్డి, ప్రగతి సింగారం ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు పెంట రాజన్న, యూనియన్ సభ్యులు పిట్టల రఘుపతి, సుధాకర్, మాదారపు సమ్మయ్య, మోరే రవి, మిరియాల తిరుపతి, బిల్లా సతీష్, సందీప్ రెడ్డి, తిరుపతి, సతీష్, శ్రీకాంత్, అనిల్, అఖిల్, తిరుపతిలతోపాటు మరో పదిమంది ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య సమక్షంలో పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, సర్పంచ్ పోతు సుమలత రమణారెడ్డి, దూలం నాగరాజు, మామిడి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

చేతగాని కాంగ్రెస్, సాధ్యంకాని హామీలు : చల్లా

నవతెలంగాణ-సంగెం

సాధ్యం కానీ హామీలు ఇస్తూ,మాయమాటలతో ప్రజలను మోసం చేయాలని కాంగ్రెసోళ్ల చూస్తున్నారని, రాష్ట్ర బడ్జెట్ కంటే ఎక్కువ నిధులతో పథకాలను ఎరవేస్తున్నారని, చేతకాని కాంగ్రెస్ సాధ్యం కానీ హామీలు ఇస్తూ వలస నాయకులతో పబ్బం కడుకుంటున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు.మండలంలోని వంజరపల్లి, కష్టానగర్,చింతపల్లి గ్రామాలలో శుక్రవారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గ్రామాలలో పలు కాలనీలలో పర్యటిస్తూ కారుగుర్తుకు ఓటువేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పెంతల స్రవంతి అనిల్,కడారి మోహన్ యాదవ్, యంపిపి కందకట్ల కళావతి నరహరి,జడ్పీటిసి గూడ సుదర్శన్ రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ నిమ్మగడ్డ వెంకన్న,జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పూలుగు సాగర్ రెడ్డి, ఎంపీటీసీ గుగులోతు వీరమ్మ,బొమ్మ పావని యుగంధర్, సొసైటీ చైర్మన్ లు కుమారస్వామి,వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ శంకర్ రావు, జాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-ఆత్మకూర్

పరకాల కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో నీరుకుళ్ళ గ్రామ టిఆర్ఎస్ ఉపసర్పంచి లక్ష్మణ్, సొసైటీ వైస్ చైర్మన్ పోతరాజు రాజు, నీరుకుళ్ల మాజీ సర్పంచ్ తెలంగాణ ఉద్యమకారుడు అక్కల కుమార్, తో పాటు 300 మంది టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ రేవూరి ప్రకాష్ రెడ్డి, ఇనగాల వెంకట్రాంరెడ్డి పార్టీ కండువలు కప్పి స్వాగతించారు. హౌస్ బుజుర్గ్ గ్రామంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ రేవూరి ప్రకాష్ రెడ్డి,గన్నోజు శ్రీనివాస చారి,దొమ్మటి సాంబయ్య పార్టీ కండువలు కప్పి స్వాగతించారు. నెల రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని మీ అందరినీ మా గుండెల్లో పెట్టి కాపాడుకుంటామని భరోసానిచ్చారు.

సంక్షేమ పథకాలే మరోసారి అధికారంలో కూర్చోబెడతాయి



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో 62 వ డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుండి యువత బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన అమలు పరుస్తున్నటువంటి ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందన్నారు.అలాంటి పథకాలే బిఆర్ఎస్ పార్టీని మరొక్క మారు అధికారంలోకి తేనున్నాయన్నారు.తెలంగాణ రాష్ట్రంలో యువత అభివద్ధి కోసం విద్యారంగంలో, వైద్యరంగంలో,ఐటీ రంగంలో ఎనలేని అభివద్ధి సాధించిందన్నారు.62 వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి సుధాకర్, అశోక్, రమేష్, రవీందర్,రాజేష్,సునీల్, ఠాగూర్, మధు, రవి,రవీందర్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ కష్ణ,సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, జన్ను జకార్య, రాజ్‌కుమార్, రఘురాం,రాజేందర్,శ్రీనివాస్, ప్రభాకర్, పరమేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

31వ డివిజన్‌లో బీఆర్ఎస్‌లో చేరిక

సీఎం కేసీఆర్ చేసిన అభివద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు నచ్చే ప్రజలు బీఆర్ఎస్‌ను ఆదరిస్తున్నారని, పశ్చిమ ప్రజలు వినయన్న వెంటే అని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్‌యాదవ్ అన్నారు. 31 వ డివిజన్ న్యూ శాయంపేటలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆదెబస్వరాజుకు ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా సుందర్‌రాజ్ యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు మేలు జరిగిందని అన్నారు. పశ్చిమ నియోజకర్గ అభివద్ధి ప్రధాత దాస్యం వినయ్ భాస్కర్ అని అన్నారు. నియోజకవర్గ అభివద్ధికి రూ.5 వేల కోట్లు నిధులు తీసుకొచ్చిన ఘనత ఆయనదేనన్నారు. ఈ కార్యక్రమం లో 31 వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి శివశంకర్, డివిజన్ ఇంచార్జి జోరిక రమేష్, ఆదె ఉమేష్, కామగోని వెంకటేశ్వర్లు, పద్మచారి, సజన్, రాచమళ్ళ మధు, కలకొట్ల ఉమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

47వ డివిజన్లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

కాజీపేట : పట్టణంలోని 47వ డివిజన్ 147వ బూత్ కెప్టెన్ గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ కు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శుక్రవారం రైల్వే రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులను కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంపల్లి లక్ష్మణ్, కొంకటి శరత్, సోషల్ మీడియా కన్వీనర్ గబ్బెట కరుణ్, గాజుల విజయ్, కొండేటి రోహిత్, ఎనగందుల మాలతి, నాయిని విజయ, కాళేశ్వరం రేణుక తదితరులు పాల్గొన్నారు.

సోనియాగాంధీకి వర్ధన్నపేట ఎమ్మెల్యే స్థానాన్ని గిఫ్ట్‌గా ఇవ్వాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి



నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీకి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే స్థానాన్ని బహుమతిగా ఇవ్వాలని హన్మకొండ, హసన్‌పర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి ప్రజలను కోరారు. మండలంలోని అనంతసాగర్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజును గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరు చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపిస్తే తెలంగాణ తల్లి రుణం తీర్చుకున్నవారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బండ చంటిరెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు వట్టె శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కుమార్‌యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామంచ దయాకర్, నాయకులు అంబాల సమ్మయ్య, లక్ష్మారెడ్డి, భిక్షపతి, రమేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్, బండ మహేందర్ రెడ్డి, విఘ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్యారెంటీ పథకాలే కాంగ్రెస్ విజయానికి సోపానాలు

పర్వతగిరి : త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పొందుపరిచిన ఆరు గ్యారెంటీ పథకాలే విజయానికి సోపానాలు అని పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు.మండల కేంద్రంలో ఎన్నికల కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం మండలం లోని రోళ్లకల్ గ్రామానికి చెందిన 50 మంది యువకులు వడ్లకొండ ఎంపీటీసీ అత్తి రేవతి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మంగ్య నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం బాగంగా లో జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు,మండల పార్టీ అధ్యక్షులు జాటో శ్రీనివాస్ నాయక్ వారిని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీలు నాయక్, గంగాధర్ రావు, చీదురు కిష్టయ్య, కిషన్ నాయక్, కుసం రామచందర్, వంగాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.